




# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL/2012/44706

శనివారం 26 జూలై 2025 | Akshara Rekha Telugu Daily | వెల: రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8


## ఐదోరోజూ అదే తీరు

- స్తంభించిన పార్లమెంట్ ఉభయ సభలు
- బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై వెనక్కి తగ్గని విపక్షాలు
- లోక్‌సభ, రాజ్యసభ సోమవారానికి వాయిదా



న్యూఢిల్లీ

పార్లమెంట్‌లో వర్షాకాల సమావేశాల్లో గందరగోళానికి ఇంకా తెరపడలేదు. విపక్ష సభ్యు లు ఆందోళనలు, నిరసనలు, నినాదాల కారణంగా వరుసగా ఐదో రోజు శుక్రవారం సైతం ఉభయ సభలు స్తంభించాయి. పలుమార్లు వాయిదా పడ్డాయి. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల సంఘం ప్రారంభించిన - మిగతా2లో



## ఉద్యోగాల కల్పనకు కేంద్రం ప్రోత్సాహకాలు

- పీఎంవీబీఆర్‌వై ఆవిష్కారం.. ఆగస్టు 1 నుంచి అమల్లోకి
- వచ్చే రెండేళ్లలో 3.5 కోట్లకు ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంతో ఈ పథకానికి రూ.99,446 కోట్లు కేటాయింపు
- ఇందులో 1.92 కోట్ల మంది మొదటిసారిగా ఉద్యోగం పొందిన వారు ఉండాలని ఆశయంగా పెట్టుకున్న కేంద్రం



# ఇప్పట్లో కుదరదు

- ఏపీ, తెలంగాణలో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన కోరుతూ దాఖలైన రిట్ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు
- రాజ్యాంగ నిబంధనల ప్రకారం 2026 తర్వాతే డీలిమిటేషన్ ప్రక్రియ సాధ్యమని స్పష్టీకరణ
- ఈ విషయంలో కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూ-కశ్మీర్‌తో పోల్చుకోవడం సరికాదని వ్యాఖ్య
- రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు వేర్వేరు నిబంధనలు వర్తిస్తాయని వెల్లడి
- కేంద్రం నిర్ణయంలో వివక్ష లేదన్న జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం

న్యూఢిల్లీ

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అసెంబ్లీ స్థానాల సంఖ్యను పెంచేలా నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్)కు కేంద్రాన్ని ఆదేశించాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. శుక్రవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. 'ఈ పిటిషన్‌లో చట్టబద్ధత ఏదీ కనబడలేదు. అందుకే దీన్ని డిస్మిస్ చేస్తున్నాం' అని - మిగతా2లో

## లోక్‌సభలోనే అభిశంసన చర్యలు

- కేంద్ర ప్రభుత్వ తీర్మానాన్ని స్వీకరించనున్న స్పీకర్ ఓం బిర్లా
- ప్రతిపక్షాలపై పైచేయి సాధించాలని బీజేపీ నిర్ణయం



వివరాలు 2లో..

## ఆపరేషన్ సిందూర్ ఆన్‌లోనే ఉంది

- చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్
- యుద్ధ సంసిద్ధత అనేది చాలా హైలెవెల్‌లో ఉండాలి
- యుద్ధ సామర్థ్యాన్ని పెంపుదించుకోవడానికి ప్రతి గడియా, ప్రతి నిమిషం కూడా చాలా అవసరం

# ఓబీసీల కోసం ప్రత్యేక ప్రణాళిక

- ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే
- సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం
- బీసీనని చెప్పుకునే మోదీ 11 ఏళ్లలో బీసీలకు చేసిందేమీ లేదు
- ఓబీసీల కోసం ఇక రెట్టింపు వేగంతో పని చేయబోతున్నా: రాహుల్‌గాంధీ
- తెలంగాణలో చేసిన కులగణన ఓ రాజకీయ భూకంపమని వ్యాఖ్య
- ఏఐసీసీ ఓబీసీ విభాగం 'భాగీదారీ న్యాయ సమ్మేళనం'లో నేతలు



న్యూఢిల్లీ

ఓబీసీల అభ్యున్నతి, సంక్షేమం కోసం కొత్త పథకాలు తీసుకురావాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. వెనుకబడిన వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందజేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు. ఓబీసీలను అభ్యున్నతి వైపు ఎలా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై పార్టీ ఆధ్వర్యంలో ఒక నక్షా (ప్రణాళిక) సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. విభజించి పాలించడమే మోదీ ప్రభుత్వ విధానమని దుయ్యబట్టారు. తాను బీసీనని చెప్పుకుంటున్న ప్రధాని మోదీ గడచిన - మిగతా2లో



## హెచ్‌సీయూ భూముల్లో సీఎంకు కమీషన్లు

- క్విడ్ ప్రో కో కింద బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌కు రూ. 1,600 కోట్ల కాంట్రాక్టు
- బీజేపీ ఎంపీకి కమీషన్లు ఇస్తుంటే రాహుల్ మౌనం ఎందుకు?
- రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ నడుమ రాజకీయ అక్రమ సంబంధం
- సోనియా ఉత్తరాన్ని అర్థం చేసుకోలేని రేవంత్‌పై జాలి వేస్తోంది
- బీఆర్ఎస్‌వీలో రాష్ట్రస్థాయి విద్యార్థి సేన పరిషత్ విలీన కార్యక్రమంలో కేటీఆర్

## కొవిడ్ టీకాలతో ముప్పులేదు



- లోక్‌సభకు తెలిపిన నడ్డా
- టీకాలతో తగ్గిన 25 లక్షల మరణాలు
- భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) అధ్యయనం ఈ సంగతి నిగ్గుదేల్చింది
- రెండు డోసుల కొవిడ్ టీకాలు తీసుకుంటే ఆకస్మిక మరణ ప్రమాదం తగ్గుతుందని తేలింది

## మాల్దీవులకు రూ.4,850 కోట్ల రుణం



- ప్రకటించిన ప్రధాని మోదీ
- పరస్పర విశ్వాసమే ప్రాతిపదికగా భారత్, మాల్దీవుల మైత్రి సాగుతోంది
- ఇరు పక్షాల పెట్టుబడుల ఒప్పందాన్ని ఖరారు చేసే దిశగా పని చేస్తాం
- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంప్రదింపులు ప్రారంభమయ్యాయి



## రాహుల్‌ది ఏ కులమో చెప్పు

- మోదీని కన్వర్టెడ్ బీసీ అంటావా?
- సీఎం రేవంత్‌పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం
- సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి మిడిమిడి జ్ఞానంతో అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారు
- అప్పట్లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ కులాన్ని జాతీయ స్థాయిలో ఓబీసీ జాబితాలో చేర్చింది

న్యూఢిల్లీ

ప్రధాని మోదీని కన్వర్టెడ్ బీసీ అంటున్న సీఎం రేవంత్‌రెడ్డి.. మొదట వారి నాయకుడు (రాహుల్ గాంధీ) ఏ సామాజిక వర్గమో, ఏ కులమో చెప్పాలని కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై ఇచ్చిన ప్రజెంటేషన్‌లో ప్రధాని మోదీని కన్వర్టెడ్ బీసీ అన్నారని.. సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి మిడిమిడి జ్ఞానంతో అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారని విమర్శించారు. శుక్రవారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో - మిగతా2లో

# హెచ్‌సీయూ భూముల్లో సీఎంకు కమీషన్లు

హైదరాబాద్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకం, తాకట్టు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏపీకి చెందిన బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ కమీషన్లు ఇప్పించాడని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు ఆరోపించారు. అందుకు ప్రతిఫలంగా (క్విడ్ ప్రో కో) కింద రూ. 1,600 కోట్ల విలువ చేసే ఫోర్త్ సిటీ రోడ్డు కాంట్రాక్టును ఆయనకు సీఎం అప్పగించారన్నారు. బీజేపీ ఎంపీకి కాంగ్రెస్ సీఎం రేవంత్‌రెడ్డి రూ. వందల కోట్ల విలువ చేసే కాంట్రాక్టులు ఇస్తుంటే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. బీజేపీ నేతలతో కాంగ్రెస్ సీఎం కుమ్మక్కు అవుతున్న సంగతి రాహుల్‌కు కనిపించడం లేదా అని కేటీఆర్ నిలదీశారు. తెలంగాణ భవన్ వేదికగా బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగంలో తెలంగాణ రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ కేటీఆర్ సమక్షంలో విలీనమైంది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ నడుమ రాజకీయ అక్రమ సంబంధం కొనసాగుతోందని మండిపడ్డారు.

**లేఖను చదవలేని రేవంత్‌కు దొంగ డిగ్రీ ఉందేమో?**

'సోనియాగాంధీ రాసిన ఉత్తరంలో ఏముందో చదవడం రాక మురిసిపోతున్న రేవంత్‌రెడ్డిని చూస్తే జాలేస్తోంది. సీఎం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాలేనని సోనియా గాంధీ చెప్పిన మాటను అర్థం చేసుకోలేక తనను ప్రశంసించిందని మురిసిపోతున్నాడు. సోనియా లేఖను కూడా చదివే తెలివి రేవంత్‌రెడ్డికి లేదు. లెటర్‌ను కూడా చదవలేని రేవంత్‌రెడ్డికి దొంగ డిగ్రీ ఉందేమోనని అనుమానం వస్తోంది'అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. బీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేస్తున్న పోలీసు అధికారులు వైఖరి మార్చుకోవాలని హెచ్చరించారు. చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తున్న పోలీసు అధికారులకు తాము అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తామన్నారు.

**ఆఫర్ లెటర్లతో గప్పాలు**

'ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వని రేవంత్‌రెడ్డి.. ఆఫ ర్ లెటర్లు ఇచ్చి గొప్పలు చెప్పుకుంటున్నాడు. చరిత్ర ఉన్నంతకాలం తెలంగాణ రాష్ట్రం కోసం విద్యార్థులు చేసిన పోరాటాలు, అమరవీరుల బలిదానాలను ప్రజలు చెప్పుకుంటారు. నల్లగొండ జిల్లా కేసీఆర్ పాలనలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. విద్యార్థులు సహా అన్ని వర్గాలకు మోసపూరిత హామీలు




ఇచ్చి రేవంత్ అధికారంలోకి వచ్చాడు. హామీల అమలు నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు రోజుకో ఆరోపణ మాపై చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాడు'అని కేటీఆర్ మండిపడ్డారు. సమావేశంలో మాజీ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, పల్లా ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఓటు తూటాతో ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి**

లింగంపేట ఆత్మగౌరవ గర్జన సభలో కేటీఆర్

సాక్షి ప్రతినిధి, కామారెడ్డి: స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఓటు అనే తూటాతో బీఆర్‌ఎస్‌ను గెలిపించుకుంటే అహంకారంతో విర్రవీగుతున్న సీఎం రేవంత్‌రెడ్డికి, ఆయనకు తొత్తులుగా పనిచేస్తున్న అధికారులకు బుద్ధి వస్తుందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు వ్యాఖ్యానించారు. 'పాలన చేతగాక రాష్ట్రాన్ని తెర్లు జేసిండ్రు. గురుకులాల్లో నూరు మంది పోరగాండ్లు చనిపోయిండ్రు. అందాల భామలకు లక్ష రూపాయల భోజనం పెట్టిన ప్రభుత్వానికి.. పిల్లలకు వంద రూపాయల భోజనం పెట్టడానికి చేతులు రావడం లేదు.

మీదికెల్లి బలుపు మాటలు.. ఇలాంటి ప్రభుత్వానికి ఓటు తూటానే సరైన సమాధానం'అని కేటీఆర్ పేర్కొన్నారు.

శుక్రవారం కామారెడ్డి జిల్లా లింగంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆత్మగౌరవ గర్జన సభలో లింగంపేటకు చెందిన దళిత నేత ముదాం సాయిలును సన్మానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ లింగంపేటలో అంబేద్కర్ జయంతి రోజున అంబేద్కర్ విగ్రహం సాక్షిగా ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు దళిత నేత ముదాం సాయిలు బట్టలూడదీశారన్నారు. కానీ తాము అదే అంబేద్కర్ సాక్షిగా సాయిలును గౌరవించామన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే కేసీఆర్ పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని.. తెలంగాణ ఏర్పడిన తర్వాత 125 అడుగులతో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. రేవంత్ ప్రభుత్వ అరాచకాలు, దారుణాల నుంచి తెలంగాణ ప్రజలను రక్షించేది ఒక్క కేసీఆర్ నాయకత్వమేనన్నారు. కాగా, కేసీఆర్ దెబ్బతో తెలంగాణను వదిలివెళ్లిన చంద్రబాబు మళ్లీ తెలంగాణలో టీడీపీ జెండా ఎగరాలని కుట్ర చేస్తున్నారని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ఆరోపించారు. 'బనకచర్ల'పై ఢిల్లీలో సమావేశానికి వెళ్లబోనన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. చంద్రబాబు పిలవగానే ఉరికి సంతకం పెట్టి గోదావరి నీళ్లను రాసిచ్చారని దుయ్యబట్టారు.

# లోటు నుంచి సాధారణం దిశగా..

హైదరాబాద్

నైరుతి వర్షాలు జోరందుకున్నాయి. వారం రోజులుగా కురుస్తున్న వానలు రైతాంగానికి ఊరటనిస్తున్నాయి. సీజన్ ప్రారంభం నుంచి దాదాపు నెలన్నర పాటు తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనగా..ఇప్పుడిప్పుడే కురుస్తున్న వానలు సాగు పనులకు కాస్త ఊతమిస్తున్నాయి. వర్షపాత గణాంకాలు లోటు నుంచి సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. నైరుతి రుతుపవనాల సీజన్‌లో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 31.48 సెంటీమీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, శుక్రవారం నాటికి 30.48 సెంటీమీటర్ల వర్షం కురిసింది. రాష్ట్ర వ్యాప్తంగా వర్షపాతాన్ని పరిశీలిస్తే.. 3 శాతం లోటు ఉంది. శనివారం ఉదయంకల్లా గణాంకాలు లోటు నుంచి సాధారణాన్ని చేరుకుంటాయని, నెలాఖరుకల్లా రాష్ట్ర వ్యాప్తంగా ఆశాజనకంగా వర్షపాత గణాంకాలుంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

12 జిల్లాల్లో సాధారణం కంటే ఎక్కువగా...

12 జిల్లాల్లో సాధారణం కంటే అధిక వర్షాలు నమోదయ్యాయి. మహబూబ్‌నగర్‌లో సాధారణం కంటే 40 శాతం అధికంగా వర్షాలు కురిశాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలో 34 శాతం, రంగారెడ్డి జిల్లాలో 24 శాతం, నారాయణపేటలో 14 శాతం, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 13 శాతం అధిక వర్షాలు కురిశాయి. భద్రాద్రి కొత్తగూడెం, మహబుబాబాద్, వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, వనపర్తి, ఖమ్మం, ములుగు జిల్లాల్లో కూడా సాధారణం



కంటే అధిక వర్షాలు కురిశాయి. మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో ఇంకా వర్షపాతం గణాంకాలు లోటులోనే ఉన్నాయి. మిగిలిన జిల్లాల్లో సాధారణ వర్షపాతానికి కాస్త సమీపానికి వచ్చాయి.

తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

వాయువ్య బంగాళాఖాతం, దాని పరిసరాల్లోని పశ్చిమబెంగాల్ తీరం, బంగ్లాదేశ్ ప్రాంతంలో వాయుగుండం కేంద్రీకృతమైనట్టు వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు ఈశాన్య అరేబియన్ సముద్ర ప్రాంతం నుంచి మహారాష్ట్ర మీదుగా ఉత్తర ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఇది సముద్రమట్టం నుంచి సగటున 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఉన్నట్టు వివరించింది దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా చాలాచోట్ల తేలికపాటి వర్షాలు, ఉత్తర ప్రాంత జిల్లాల్లోని కొన్నిచోట్ల మోస్తరు వర్షాలు, ఒకట్రెండు చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశముంది.

# ఆపరేషన్ సిందూర్ ఆన్‌లోనే ఉంది

న్యూఢిల్లీ

పహల్గామ్ ఉగ్రదాడిలో తర్వాత పాకిస్తాన్‌లో ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అనేది ఇంకా ఆన్‌లోనే ఉందని సీడీఎస్(చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్) జనరల్ అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు. ఈరోజు(శుక్రవారం జూలై 25) ఢిల్లీలో జరిగిన డిఫెన్స్ సెమినార్‌కు హాజరైన అనిల్ చౌహాన్ మాట్లాడుతూ..ఆపరేషన్ సిందూర్ అనేది అవసరమైన సందర్భంలో మళ్లీ జూలు విదల్చడానికి ఇంకా సిద్ధంగానే ఉందన్నారు.

అదీ నిరంతరం నేర్చుకునే ప్రక్రియ

ఇక భారతదేశ యుద్ధ సామర్థ్యం గురించి ఆయన పలు కీలక విషయాలను చెప్పుకొచ్చారు. యుద్ధ సంసిద్ధత అనేది చాలా హైలెవెల్‌లో ఉండాలన్నారు. యుద్ధ సామర్థ్యాన్ని పెంపుదించు కోవడానికి ప్రతి గడియా, ప్రతి నిమిషం కూడా చాలా అవసరమన్నారు. అటు సస్త్ర(యుద్ధం) ఇటు శాస్త్రం(జ్ఞానం) అనేవి మిలటరీకి 24%ఇ%7, 365 రోజులు చాలా కీలకమన్నారు.

మూడు స్థాయిల్లో మాస్టర్ కావాలి..

యుద్ధ రంగంలోకి దిగే సైనికుడు న్రధానంగా మూడు స్థాయిల్లో మాస్టర్ కావాల్సిన అసవరం ఉందన్నారు. అందులో , నిర్ధిష్టమైన ప్రణాళిక, వ్యూహాత్మకత, కార్యాచరణ, అనేవి యుద్ధ రంగంలో ప్రధాన భూమిక పోషిస్తాయన్నారు. వీటిలో ప్రతీ సైనికులు ఆరితేరి ఉండాలన్నారు. ఇది ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ ముందకు సాగడమే తప్ప ఇందులో షార్ట్ కట్స్ అంటూ ఏమీ ఉండవన్నారు. ప్రస్తుత రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానం యొక్క నిరంతర పురోగతి ద్వారా మనం అపూర్వ మైన వేగాన్ని చూస్తున్నామని, దాన్ని అందిపుచ్చుకుంటూ ముందుకు సాగితేనే యుద్ధంలో పైచేయి సాధిస్తామన్నారు.

కాగా, ఏప్రిల్ 22వ తేదీన పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది అసువులు బాసారు. కశ్మీర్ పర్యాటక ప్రాంతాల్నిచూ డటానికి వెళ్లిన పర్యాటకులు ఉగ్రవాదుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలోనేఆపరేషన్ సిందూర్‌ను భారత్ చేపట్టింది. మే 7వ తేదీన భారత్ చేపట్టిన ఈఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్ ఉనికిలో లేకుండా పోయే ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకుంది.ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాక్ అతాలకుతలమైంది. భారత్ దాడుల్ని తిప్పి కొట్టలేక ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. ఆపరేషన్ సింధూర్ తర్వాత పాకిస్తాన్ కాస్త దారికొచ్చింది. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్‌లోకి చొచ్చుకుపోయిని భారత ఆర్మీ బలగాలు అక్కడ కీలక ఉగ్రస్థావరాలను చిన్నాభిన్నం చేశారు. సుమారు వందమందికి పైగా ఉగ్రవాదుల్ని మట్టుబెట్టడం ఒకటైతే, ఉగ్రస్థావరాలు ఉన్న చోటల్లా భారత్ చేసిన దాడులకు పాకిస్తాన్ ఊపిరి తీసుకోలేకపోయింది. అలాగే పాక్ ఆర్మీ క్యాంపుల్ని కూడా భారత్ టార్గెట్ చేసి పైచేయి సాధించింది. భారత్ దాడులకు గుక్క తిప్పులేకపోయిన పాకిస్తాన్.. మే 10వ తేదీన కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చింది. పాకిస్తాన్ మిలటరీ ఆపరేషన్ డైరెక్టర్ జనరల్.. భారత్ ఆర్మీకి ఫోన్ చేసి కాల్పుల విరమణ ఒప్పందానికి తమ సంసిద్ధతను వ్యక్తం చేశారు.. అదే సమయంలో పాకిస్తాన్ మళ్లీ ఎటువంటి దుస్సాహసానికి పాల్పడ్డాఆపరేషన్ సిందూర్ ఆన్‌లోనే ఉందని గట్టి హెచ్చరికల నడుమ కాల్పుల విరమణకు అంగీకరించింది భారత్.

## రాహుల్‌ది ఏ కులమో చెప్పు




-మొదటిపేజీ తరువాయి

కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. "1994లో గుజరాత్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మండల్ కమిషన్ నివేదిక ప్రకారం.. మోదీ కులాన్ని బీసీ జాబితాలో చేర్చింది. అప్పుడు మోదీ ఎమ్మెల్యేగా కూడా లేరు. అప్పట్లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ కులాన్ని జాతీయ స్థాయిలో ఓబీసీ జాబితాలో చేర్చింది. అదే సమయంలో విశ్వబ్రాహ్మణులతో పాటు మరికొన్ని కులాలను కూడా బీసీల్లో చేర్చారు. ఆ తర్వాత కూడా చాలా కులాలను ఎస్సీ, ఎస్టీల జాబితాలో చేర్చారు. మరి వారందరినీ కూడా కన్వర్టెడ్ కులాలకు చెందిన వారని చెబుతారా?" అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. పెంచిన బీసీ రిజర్వేషన్లతో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని బీజేపీ కోరుకుంటోందని.. అయితే ఆ 42శాతం రిజర్వేషన్లు అక్బరుద్దీన్, అసదుద్దీన్, అజారుద్దీన్, షబ్బీర్ అలీ వంటి ముస్లిం వర్గానికి కాకుండా పూర్తిగా బీసీలకే అందేలా ఉండాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనలో 56 శాతం బీసీలు ఉన్నట్టు తేలిందంటూ.. అందులోనే 10 శాతం ముస్లింలను చూపించిందన్నారు. 10శాతం ఈబీసీ రిజర్వేషన్లలో ముస్లింలు లబ్ధి పొందే అవకాశం ఉందని, మళ్లీ బీసీల కింద చూపి మరో 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి, రాహుల్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఇలా తెచ్చే బీసీ రిజర్వేషన్లతో అసదుద్దీన్ పార్టీ, షబ్బీర్ ఆలీ, అజారుద్దీన్ వంటి కాంగ్రెస్ నేతలకు లబ్ధి చేకూర్చడమే తప్ప.. బీసీలకు ఒనగూరే ప్రయోజనమేమీ లేదన్నారు. తాము కాంగ్రెసలా తూతూమంత్రపు సర్వేలు చేయబోమని... రాజ్యాంగ బద్ధంగా కులగణన చేసి, బీసీలకు న్యాయం చేస్తామని కిషన్‌రెడ్డి చెప్పారు.

**పార్టీ నిర్ణయిస్తే సమర్థిస్తాం..**

బండారు దత్తాత్రేయను ఉపరాష్ట్రపతి చేయాలన్న సీఎం రేవంత్ వ్యాఖ్యలను మీడియా ప్రస్తావించగా.. కిషన్‌రెడ్డి స్పందిస్తూ.. "వేరే వారికి నీతులు చెప్పే ముందు రేవంత్‌రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేసి, బీసీని ముఖ్యమంత్రిని చేయాలి. దత్తాత్రేయ ఉపరాష్ట్రపతి అభ్యర్థిత్వంపై మా పార్టీ నిర్ణయం తీసుకుంటే తప్పకుండా సమర్థిస్తాం" అని చెప్పారు. తెలంగాణలో ఫోన్‌ట్యాపింగ్‌పై ఇప్పటివరకూ చర్యలేమీ లేవని, కాంగ్రెస్ అధిష్ఠానానికి, బీఆర్‌ఎసకు మధ్య అవగాహన కుదిరిందని ఆరోపించారు.

**బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రణాళికలు: పాయల్ శంకర్**

కులగణన ద్వారా బీసీల జనాభా లెక్క తేలినప్పుడు ఆ ప్రాతిపాదికన రాష్ట్ర మంత్రివర్గంలో ఎందుకు మంత్రి పదవులు ఇవ్వట్లేదని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ మాటలకు, చేతలకు పొంతన లేదని.. కేవలం బీజేపీని బద్నాం చేసి తప్పించుకోవాలని చూస్తోందని ఆరోపించారు.

## లోక్‌సభలోనే అభిశంసన చర్యలు

న్యూఢిల్లీ

అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే తీర్మానాన్ని మాత్రమే లోక్‌సభలో చర్చకు స్వీకరించే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. ఆ తర్వాత ఆయనపై విచారణ కోసం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేస్తారని తెలిపాయి. జస్టిస్ వర్మ అవినీతికి పాల్పడినట్లు కమిటీ విచారణలో తేలితే అభిశంసన ప్రక్రియ ప్రారంభిస్తారని పేర్కొన్నాయి. జస్టిస్ వర్మ అభిశంసన కోసం రాజ్యసభలో ఇప్పటికే విపక్ష 'ఇండియా' కూటమి ఒక తీర్మానం ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ తీర్మానాన్ని అప్పటి ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ స్వీకరించడం వివాదాస్పదంగా మారింది. చివరకు అదే ఆయన పదవికి ఎసరుపెట్టింది. రాజ్యసభలో ప్రతిపక్షాల తీర్మానాన్ని ప్రభుత్వం పూర్తిగా పక్కనపెట్టబోతున్నట్లు తెలిసింది. జస్టిస్ వర్మ విషయంలో తామే పైచేయి సాధించాలని అధికార బీజేపీ నిర్ణయించుకుంది. ఆయనను పార్లమెంట్‌లో అభిశంసించడం ద్వారా న్యాయ వ్యవస్థలో అవినీతిని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమన్న సంకేతాలను ఇవ్వదలిచింది. అంతేకాకుండా న్యాయ వ్యవస్థ కంటే పార్లమెంటే అత్యున్నతం అని తేల్చిచెప్పాలని బీజేపీ భావిస్తున్నట్లు సమాచారం.

## డీలిమిటేషన్ ఇప్పట్లో కుదరదు

-మొదటిపేజీ తరువాయి



ధర్మాసనం పేర్కొంది. 2014 నాటి ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను అమలు చేయాలని... దాని ప్రకారం ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్యను పెంచేందుకు డీలిమిటేషన్ ప్రక్రియను కేంద్రం ప్రారంభించేలా ఆదేశించాలని ప్రొఫెసర్ కె. పురుషోత్తంరెడ్డి రిట్ పిటిషన్ దాఖలు చేశారు. కేంద్రపాలిత ప్రాంతంగా మార్చిన జమ్మూ%–%కశ్మీర్‌లో నియోజకవర్గాల పునర్విభజన కోసం నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్రం.. ఇదే విషయంలో ఏపీ, తెలంగాణను మినహాయించడం వివక్షేనని.. ఇది రాజ్యాంగ విరుద్ధమని పురుషోత్తంరెడ్డి పేర్కొన్నారు. అయితే సుప్రీంకోర్టు ధర్మాసనం మాత్రం జమ్మూ–కశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతం కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి ఏపీ, తెలంగాణను మినహాయించడం రాజ్యాంగబద్ధమేనని స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 170 (3)కి లోబడే ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ఉందని, దాని ప్రకారం 2026 తర్వాత నిర్వహించే తొలి జనాభా లెక్కల అనంతరమే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను చేపట్టడం సాధ్యమవుతుందని తేల్చిచెప్పింది.

**అనుమతిస్తే ఇక పిటిషన్ల వరద: సుప్రీం ధర్మాసనం**

జమ్మూ%–%కశ్మీర్‌లో ఇప్పటికే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడంపై పిటిషనర్ చేసిన వివక్ష వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు మధ్య నియోజకవర్గాల పునర్విభజనలో వర్తించే నిబంధనలు వేర్వేరుగా ఉన్నాయని, అందుకే జమ్మూకశ్మీర్‌కు జారీ చేసిన నోటిఫికేషన్‌ను రాష్ట్రాల పరిస్థితులతో సరిపోల్చడం తగదని వ్యాఖ్యానించింది. ఇలాంటి విజ్ఞప్తులను స్వీకరిస్తే దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఇలాంటి పిటిషన్లు వరదలా కోర్టులను ముంచెత్తే ప్రమాదం ఉందని అభిప్రాయపడింది. అలాంటి పరిణామాలకు తాము తలవంచలేమని జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది.

# ఓబీసీల కోసం ప్రత్యేక ప్రణాళిక

-మొదటిపేజీ తరువాయి

11 ఏళ్లలో ఓబీసీల కోసం చేసిందేమీ లేదని విమర్శించారు. శుక్రవారం ఢిల్లీలోని తాల్కటోరా స్టేడియంలో ఏఐసీసీ ఓబీసీ విభాగం నిర్వహించిన 'భాగిదారీ న్యాయ సమ్మేళనం'లో ఆయన మాట్లాడారు.

**ఆర్ఎస్ఎస్, బీజేపీ విషం లాంటివి..**

'తెలంగాణలో ప్రతి సామాజిక వర్గానికి సంబంధించి ఒక నివేదిక తయారు చేశారు. కర్ణాటకలో కూడా చేస్తున్నారు. దాని ఆధారంగా వారికి పథకాలు రూపొందిచాలని ముఖ్యమంత్రులకు సూచించాం. సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని కోరాం. తెలంగాణ, కర్ణాటక సర్వేల్లో అగ్రకులాలకు చెందినవారు 5, 10 శాతం ఉన్నారని తెలుస్తోంది. వీళ్లే ప్రభుత్వాల ఏర్పాటులో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఎందుకంటే వీళ్ల దగ్గర విద్య, మానసిక బలం ఉంది. ఆర్ఎస్ఎస్, బీజేపీ విషం లాంటివి. ఆ విషాన్ని ఒక్కసారి రుచి చూద్దామనుకుంటే చనిపోతారు. ఓబీసీ కులగణన చేయాలని మొట్ట మొదటిసారిగా రాహుల్‌గాంధీ చెప్పారు. గతంలో ఎవరూ చెప్పలేదు. అలాంటి రాహుల్‌గాంధీకి మద్దతిస్తారా? లేక దేశాన్ని ముక్కలు చేసేవారికా? ఆలోచించుకోవాలి..'అని ఖర్గే అన్నారు.

**మోదీ అబద్ధాలకు సర్దార్**

'బీసీ అయిన నన్ను కాంగ్రెస్ వాళ్లు వేధిస్తున్నారని ప్రధాని మోదీ పదే పదే అంటున్నారు. మేము కాదు.. మోదీయే అందరినీ వేధిస్తున్నారు. అందరినీ మట్టిలో కలిపేసి ఆయన ఒక్కడే సజీవంగా ఉండాలనుకుంటున్నారు. మోదీజీ ఎప్పుడూ అబద్ధాలే చెబుతారు. ఆయన అబద్ధాలకు సర్దార్. పార్లమెంటులో కూడా అసత్యాలు చెబుతారు. అబద్ధాలు చెప్పే ప్రధాని దేశం, సమాజానికి మంచి చేయలేరు..'అని ఖర్గే ధ్వజమెత్తారు.

**ఓబీసీ వర్గాలను రక్షించుకోవడంలో వెనుకబడ్డా: రాహుల్‌గాంధీ**

ఓబీసీ వర్గాన్ని రక్షించే విషయంలో నేను వెనుకబడ్డా. మీ సమస్యలను ఆ సమయంలో నేను లోతుగా అవగాహన చేసుకోలేదు. 10, 15 ఏళ్ల ముందు దళితులు, ఆదివాసీల సమస్యలను అర్థం చేసుకోగలిగా. కానీ ఓబీసీల సమస్యలను లోతుగా అర్థం చేసుకోలేకపోయా. ఇది కాంగ్రెస్ పార్టీ తప్పు కాదు.. కచ్చితంగా నా తప్పే. ఆ సమయంలోనే కులగణన చేయించి ఉంటే..ఇప్పుడు నేను చేయించాలనుకున్నట్లుగా ఉండేది కాదు. ఓబీసీల కోసం ముందుగా నేను చేయలేకపోయిన పనిని ఇప్పుడు రెట్టింపు వేగంతో చేయబోతున్నా..'అని లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తెలిపారు.

**తెలంగాణ సర్కారు వద్ద ఉన్న డేటాకు తిరుగులేదు..**



'తెలంగాణలో చేసిన కులగణన ఒక రాజకీయ భూకంపం. అది దేశ రాజకీయాలను కుదిపేసింది. దాని తర్వాత పరిణామాలు ఇంకా మీరు చూడలేదు. గతంలో ఒకసారి సునామీ వచ్చింది. రెండు మూడు గంటల తర్వాత దాని ప్రభావం కనిపించింది. అదే తెలంగాణలోనూ జరిగింది. తెలంగాణ ప్రభుత్వం చేతుల్లో ఉన్న డేటాకు దేశంలో ఎక్కడా ఎదురులేదు. ఆ డేటా ఆధారంగా తెలంగాణలోని మొత్తం కార్పొరేట్ సంస్థల్లో ఎంతమంది ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు ఉన్నారనేది ఒక్క నిమిషంలోనే చెప్పవచ్చు. అయితే తెలంగాణలో కార్పొరేట్లలో ఎంతమంది ఓబీసీ యజమానులు, దళిత యజమానులు ఉన్నారు? అక్కడ లక్షలు, కోట్ల రూపాయల ప్యాకేజీలు లభిస్తాయి. కానీ ఓబీసీలకు ఎంత ప్యాకేజీ లభిస్తోందని అడిగితే..నేను జీరో అంటాను. అక్కడ దళితులు, ఓబీసీలు, ఆదివాసీల్లో ఎవ్వరికీ ఇలాంటి ప్యాకేజీలు దక్కడం లేదు. దేశంలో దళితులు, ఆదివాసీలు, ఓబీసీలే కూలీ పనిచేస్తారు..'అని రాహుల్ పేర్కొన్నారు.

**ఉత్పాదక శక్తికి గౌరవం దక్కాలి**

'ఏ దేశాన్ని అయినా నడిపించేది ఉత్పదక శక్తే. అలాంటి శక్తికి దేశం ఏం ఇస్తోంది? రోడ్లు, భవనాలు, కాలేజీలు, ఆసుపత్రులు, ఆలయాలు నిర్మించేది మీరే. ఈ పని కోసం దేశం మీకు ఏం ఇస్తోంది? నేను ఏదైనా అనుకుంటే అది సాధించే వరకు ఊరుకోను. కులగణన ఒక్కటే కాదు.. ఉత్పాదక శక్తికి దేశంలో గౌరవం దక్కాలన్నదే నా లక్ష్యం. దేశ ఉత్పాదక శక్తి చరిత్రను ఆర్ఎస్ఎస్, బీజేపీలు కలిసి చెరిపేసే ప్రయత్నం చేశాయి. పాఠ్య పుస్తకాల్లో ఓబీసీల చరిత్ర ఎక్కడుంది? దేశంలో 55, 60 శాతం ఉన్న ఓబీసీల చరిత్రను కావాలనే చెరిపేశారు.

ఎప్పుడైతే మీరు మీ చరిత్ర తెలుసుకుంటారో ఆ రోజు ఆర్ఎస్ఎస్ మీ శత్రువు అని తెలుసుకుంటారు. మా ప్రభుత్వాలు ఉన్నచోట ముందుగా కులగణన ఎక్స్‌రే, ఎంఆర్ఐ చేస్తాం. ఓబీసీలు ఎంతమంది ఉన్నారు? ఎక్కడున్నారు? భాగస్వామ్యం ఎంత? అనేది తేలుతుంది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ స్థాయిలో కుల గణన, 50 శాతం అడ్డుగోడలు పడగొతాం..'అని కాంగ్రెస్ అగ్రనేత చెప్పారు.

**ఇంగ్లిష్‌తో డబుల్ బ్యారెల్ ప్రోగ్రెస్**

'చదువు ఉన్నవారు వేగంగా అభివృద్ధి చెందుతారని తెలంగాణ సర్వేలో తెలిసింది. విద్యతో పాటు మీ దగ్గర ఇంగ్లిష్ ఉంటే డబుల్ బ్యారెల్ ప్రోగ్రెస్ ఉంటుందని తేలింది. ఇంగ్లిష్‌ను దేశం నుంచి తొలగించేస్తామని బీజేపీ నేతలు చెబుతున్నారు. ప్రాంతీయ భాషలు ఎంతో అవసరం. కానీ దాంతో పాటు ఇంగ్లిష్ కూడా అవసరం. అందుకే మా మూడో నినాదం ప్రైవేట్ విద్యా విధానంలో దళితులకు, ఆదివాసీ, వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించడమే..'అని రాహుల్ చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, సురేష్ షెట్కార్, బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, కర్ణాటక సీఎం సిద్ధ రామయ్య, రాజస్తాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ భగేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదోరోజూ అదే తీరు

-మొదటిపేజీ తరువాయి

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై విపక్షాలు మండిపడ్డాయి. దీనిపై పార్లమెంట్‌లో వెంటనే చర్చించాలని, కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని నిలదీశాయి. నినాదాలతో హోరెత్తించాయి. ప్రతిపక్షాల ఆగ్రహావేశాల వల్ల పరిస్థితి చెయ్యి దాటిపోతుండడంతో లోక్‌సభ, రాజ్యసభను సోమవారానికి వాయిదా వేస్తుతన్నట్లు సభాపతులు ప్రకటించారు. చెప్పుకోదగ్గ కార్యకలాపాలేవీ జరగకుండానే వర్షాకాల సమావేశాల్లో తొలివారం ముగిసిపోవడం గమనార్హం.

**లోక్‌సభలో నినాదాల హోరు**

లోక్‌సభ శుక్రవారం ఉదయం ప్రారంభమైన వెంటనే ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు ప్రారంభించారు. స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలు ప్రారంభించారు. దీనిపై చర్చకు విపక్ష సభ్యులు అడ్డుతగిలారు. చేసేది లేక స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. సభ పునఃప్రారంభమైన తర్వాత కూడా పరిస్థితిలో మార్పు రాలేదు. విపక్ష ఎంపీలు వెల్‌లోకి దూసుకొచ్చి నినాదాలు చేశారు.

ఓటర్ల జాబితా సవరణపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, విపక్షాలు సహకరించాలని స్పీకర్ స్థానంలో ఉన్న జగదాంబికా పాల్ కోరారు. అయినా విపక్ష సభ్యులు వినిపించుకోలేదు. ఇప్పుడే చర్చ ప్రారంభించాలని తేల్చిచెప్పారు. వారిపై జగదాంబికా పాల్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజల సమస్యలపై చర్చించాల్సి సభలో ఈ అలజడి ఏమిటని ప్రశ్నించారు. దీనివల్ల ఎవరికీ ఉపయోగం ఉండదని అన్నారు. సభ వాయిదా పడేలా చేయడం గొప్ప విషయం కాదని హితవు పలికారు. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగకపోతే దేశమే నష్టపోతుందని చెప్పారు. చర్చించాల్సిన బిల్లులు చాలా ఉన్నాయని, సహకరించాలని ప్రతిపక్షాలను కోరారు.

గోవాలో ఎస్టీలకు అసెంబ్లీ స్థానాలు కేటాయించేందుకు ఉద్దేశించిన కీలకమైన బిల్లుపై చర్చిద్దామని న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ చెప్పారు. అయినా విపక్షాల తీరులో మార్పు రాలేదు. దీంతో సభను సోమవారానికి వాయిదా వేస్తున్నట్లు జగదాంబికా పాల్ ప్రకటించారు. 'కార్గిల్ విజయ్ దివస్' నేపథ్యంలో కార్గిల్ అమర వీరులకు లోక్‌సభలో నివాళులర్పించారు. ఎంపీలంతా కొంతసేపు మౌనం పాటించారు.

**'ఓటు చోరీ బంద్ కరో'**



పార్లమెంట్ ఎగువ సభలోనూ విపక్షాల ఆందోళన యథాతథంగా కొనసాగింది. వివిధ అంశాలపై రూల్ 267 కింద చర్చను కోరుతూ విపక్షాలు ఇచ్చిన 28 నోటీసులను తిరస్కరిస్తున్నట్లు డిప్యూటీ చైర్మన్ హరివంశ్ చెప్పారు. బిహార్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ అంశాన్ని ప్రతిపక్ష ఎంపీలు లేవనెత్తారు. దీనిపై సభలో తక్షణమే చర్చించాలని పట్టుబట్టారు. ఉదయం రాజ్యసభ మొదలైన వెంటనే నినాదాలు మిన్నంటడడంతో రఘువంశ్ సభను మధ్యాహ్నం వరకు వాయిదా వేశారు. సభ మళ్లీ ప్రారంభమైన తర్వాత ప్రశ్నోత్తరాలు ప్రారంభించారు.

వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్‌పై బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ సమాధానం ఇస్తుండగా ప్రతిపక్ష ఎంపీలు బిగ్గరగా కేకలు వేశారు. బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణను ఆపాలని డిమాండ్ చేశారు. 'ఓటు చోరీ బంద్ కరో' అంటూ నినదించారు. కొందరు ఎంపీలు వెల్‌లోకి ప్రవేశించారు. వెనక్కి వెళ్లిపోవాలని, సభకు సహకరించాలని సభాపతి స్థానంలో ఉన్న బీజేపీ ఎంపీ ఘన్‌శ్యామ్ తివారీ పదేపదే విజ్ఞప్తి చేసినా వారు పట్టించుకోలేదు. దాంతో సభను సోమవారానికి వాయిదా వేస్తున్నట్లు ఘన్‌శ్యామ్ తివారీ ప్రకటించారు.

**కమల్ హాసన్ ప్రమాణం**

ప్రముఖ సినీ నటుడు, మక్కల్ నీది మయ్యం(ఎంఎన్‌పీ) పార్టీ అధ్యక్షుడు కమల్ హాసన్ శుక్రవారం రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోపాటు డీఎంకే నాయకులు రాజాత్తి, ఎస్.ఆర్.శివలింగం, పి.విల్సన్ సైతం ఎగువ సభ సభ్యులుగా ప్రమాణం చేశారు.

**విపక్షాల నిరసన**

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ(ఎస్ఐఆర్)ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ విపక్ష 'ఇండియా' కూటమి ఎంపీలు పా ర్లమెంట్ ప్రాంగణంలో ర్యాలీ నిర్వహించారు. మకరద్వారం మెట్లపై వినూ త్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ అని రాసి ఉ న్న పత్రాలను చించివేసి, చెత్తకుండీలో విసి రేశారు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నా రు. ఎస్ఐఆర్‌పై పార్లమెంట్‌లో చర్చించాలని తేల్చిచెప్పారు.

**సభకు సహకరించడానికి విపక్షాల అంగీకారం**

నిరసనలు, నినాదాలు పక్కనపెట్టి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఇకపై సజావుగా సాగేందుకు సహకరిస్తామని ప్రతిపక్ష నేతలు చెప్పారు. వర్షాకాల సమావేశాల్లో నిత్యం గందరగోళ పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం అన్ని పార్టీల సీనియర్ నేతలతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సభా కార్యకలాపాలకు సహకరించాలని కోరగా, ప్రతిపక్ష నాయకులు అందుకు అంగీకరించినట్లు పార్లమెంట్ వర్గాలు తెలిపాయి. సోమవారం నుంచి నిర్మాణాత్మక చర్చలు సాగిద్దామని స్పీకర్ సూచించారు. ప్రజలకు మేలు కలిగేలా సభలో అర్థవంతమైన చర్చలు జరగాలన్నదే తన ఉద్దేశమని ఆయన వివరించారు. ఆపరేషన్ సిందూర్‌పై సోమవారం పార్లమెంట్‌లో చర్చ ప్రారంభం కానుంది.

## ఉద్యోగాల కల్పనకు కేంద్రం ప్రోత్సాహకాలు

న్యూఢిల్లీ

కొత్తగా ఉద్యోగాల కల్పనను ప్రోత్సహించేందుకు కేంద్రం నూతన పథకాన్ని ఆవిష్కరించింది. పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన (పీఎంవీబీఆర్‌వై) పేరుతో ఉద్యోగ అనుసంధాన ప్రోత్సాహక పథకాన్ని ప్రారంభించినట్టు శుక్రవారం కార్మిక శాఖ తెలిపింది. ఈ పథకం ఆగస్టు ఒకటో తేదీ నుంచి అమల్లోకి రానుందని, వచ్చే రెండేళ్లలో 3.5 కోట్లకు ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంతో ఈ పథకానికి రూ.99,446 కోట్లు కేటాయించినట్టు తెలిపింది. ఇందులో 1.92 కోట్ల మంది మొదటిసారిగా ఉద్యోగం పొందిన వారు ఉండాలని ఆశయంగా పెట్టుకొంది. 2025 ఆగస్టు ఒకటో తేదీ నుంచి 2027 జూలై 31లోగా ఈ ఉద్యోగాలను కల్పించాల్సి ఉంటుంది. కొత్తగా ఉద్యోగాలు పొందినవారితోపాటు ఉద్యోగాలు కల్పించిన యజమానులకూ ప్రోత్సాహకాలు అందించనుండడం ఈ పథకం ప్రత్యేకత. వస్తువుల తయారీ రంగానికి అధిక ప్రాధాన్యం ఇవ్వనుంది. ఈ పథకం పార్ట్-ఏలో తొలిసారిగా ఉద్యోగాలు పొందిన వారికి, పార్ట్-బిలో యజమానులకు అందించే ప్రోత్సాహకాలను ప్రస్తావించారు. తొలిసారిగా ఉద్యోగాలు పొందిన వారు ఈపీఎఫవోలో పేరు నమోదు చేసుకొని ఉంటే వారికి ఒక నెల ఈపీఎఫ్ వేతనాన్ని ప్రోత్సాహకంగా ఇస్తారు. ఇది గరిష్ఠంగా రూ.15,000 వరకు ఉంటుంది. రూ.లక్ష వరకు వేతనం పొందే వారూ ఈ ప్రోత్సాహకం పొందేందుకు అర్హులే. ఆరు నెలల సర్వీసు పూర్తయిన తర్వాత తొలి విడత ప్రోత్సాహకం లభిస్తుంది. 12 నెలలు ఉద్యోగం చేసి, యాజమాని నిర్వహించే 'ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమా'న్ని పూర్తి చేసిన తర్వాత రెండో విడత ప్రోత్సాహకం చెల్లిస్తారు. దీన్ని ఫిక్సిడ్ డిపాజిట్ రూపంలోగానీ, సేవింగ్స్ పత్రాల రూపంలోగానీ కొంతకాలంపాటు డిపాజిట్ చేయాలి. కొత్తగా సృష్టించే ఉద్యోగాలకే ఈ ప్రోత్సాహకం లభిస్తుంది. పార్ట్-బి ప్రకారం అదనంగా కల్పించే ప్రతి ఉద్యోగానికి ప్రోత్సాహకం కింద యజమానికి ప్రతినెలా రూ.3,000 చొప్పున రెండేళ్లు ఇస్తారు. తయారీ రంగ యజమానులకైతే మూడు, నాలుగేళ్లపాటు కూడా ఈ ప్రయోజనం కల్పిస్తారు.

## కొవిడ్ టీకాలతో ముప్పులేదు

ఢిల్లీ



భారతదేశంలో 18-45 వయసువారిలో ఆకస్మిక మరణ ప్రమాదం కొవిడ్ టీకాల వల్ల పెరగలేదని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా శుక్రవారం లోక్‌సభకు తెలిపారు. భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) అధ్యయనం ఈ సంగతి నిగ్గుదేల్చిందని వివరించారు. కొవిడ్ వల్ల ఆస్పత్రిపాలవడం, కుటుంబంలో ఆకస్మిక మరణాలకు గురైన చరిత్ర ఉండటం, మరణానికి 48 గంటల ముందు అతిగా తాగడం లేదా అతిగా వ్యాయామం చేయడం, మాదకద్రవ్యాలు తీసుకోవడం వంటివి జరిగితే ఆకస్మిక మరణ ముప్పు పెరుగుతుందని తేలింది. 2023 మే-ఆగస్టులో 19 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోని 47 ఆస్పత్రులలో ఐసీఎంఆర్-జాతీయ అంటువ్యాధుల పరిశోధన సంస్థ (ఎన్ఐఈ) అధ్యయనం జరిపాయి. రెండు డోసుల కొవిడ్ టీకాలు తీసుకుంటే ఆకస్మిక మరణ ప్రమాదం తగ్గుతుందని తేలినట్లు నడ్డా తెలిపారు. ఐసీఎంఆర్, ఎయిమ్స్ అధ్యయనం కూడా ఇదే సంగతి నిర్ధారించిందని చెప్పారు.

**టీకాలతో తగ్గిన 25 లక్షల మరణాలు**

కొవిడ్-19 టీకాల వల్ల 2020 నుంచి 2024 మధ్య ప్రపంచవ్యాప్తంగా 25 లక్షలకుపైగా అకాల మరణాలను నిలువరించగలిగినట్లు తాజా అధ్యయనం పేర్కొంది. ప్రతి 5400 టీకా డోసులకు ఒకటి చొప్పున మరణాన్ని ఆపగలిగినట్లు తెలిపింది. కొవిడ్-19 వ్యాక్సిన్ వల్ల ప్రయోజనం కలిగిందనడానికి ఇది విస్పష్ట ఆధారమని వివరించింది. ఇటలీలోని క్యాథలిక్ యూనివర్సిటీ ఆఫ్ మిలాన్, అమెరికాలోని స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు ఈ పరిశోధన నిర్వహించారు. వీరు కొవిడ్-19కు సంబంధించిన ప్రపంచవ్యాప్త మరణాల డేటాను విశ్లేషించారు. ఈ మరణాలు టీకా వేసుకోవడానికి ముందు సంభవించాయా లేక ఆ తర్వాత చోటుచేసుకున్నాయా అన్నది పరిశీలించారు. దీని ఆధారంగా.. ఒక నమూనాను రూపొందించి, కొవిడ్ టీకా లేకుంటే ఎన్ని మరణాలు సంభవించి ఉండేవన్నది గణించారు. టీకాల వల్ల ప్రాణాలు కాపాడుకున్నవారిలో 82 శాతం మంది.. వైరస్ సోకడానికి ముందే వ్యాక్సిన్లు పొందారని శాస్త్రవేత్తలు తెలిపారు. టీకాల సాయంతో మరణాన్ని తప్పించుకున్నవారిలో 90 శాతం మంది.. 60 ఏళ్ల పైబడ్డవారేనని వివరించారు.

## మాల్దీవులకు రూ.4,850 కోట్ల రుణం

మాలే



బ్రిటన్ నుంచి శుక్రవారం మాలే చేరుకున్న భారత ప్రధాని మోదీకి మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు ఘనస్వాగతం పలికారు. పరస్పర విశ్వాసమే ప్రాతిపదికగా భారత్, మాల్దీవుల మైత్రి సాగుతోందని ముయిజ్జుతో ద్వైపాక్షిక సంప్రదింపుల సందర్భంగా మోదీ ప్రకటించారు. ముయిజ్జు, మోదీలు వాణిజ్య, రక్షణ, మౌలిక సదుపాయాల రంగాల్లో పరస్పర సహకారంపై ద్వైపాక్షిక సంప్రదింపులు జరిపారు. కొంత కాలంగా మసకబారిన మైత్రిని పునరుద్ధరిస్తూ ప్రధాని మోదీ చేపట్టిన ఈ పర్యటనలో భాగంగా మాల్దీవులకు రూ 4,850 కోట్ల రుణాన్ని ప్రకటించారు. మాల్దీవుల వార్షిక రుణ చెల్లింపుల మొత్తాన్ని 40 శాతం మేర కుదించారు. ఈ ప్రకటన ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న మాల్దీవులకు ఎంతో ఊరట కల్పించనుంది. ఇరు పక్షాల పెట్టుబడుల ఒప్పందాన్ని ఖరారు చేసే దిశగా పని చేస్తామని, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంప్రదింపులు ప్రారంభమయ్యాయని ప్రధాని ప్రకటించారు. పొరుగుదేశాలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ భారత్ అనుసరిస్తున్న మహాసాగర్ విధానంలో మాల్దీవులది ప్రముఖ స్థానమని మోదీ పేర్కొన్నారు. "దేశాధ్యక్షుడు ముయిజ్జు నాకు స్వాగతం పలకడానికి విమానాశ్రయానికి రావడం నన్ను కదిలించింది" అని ప్రధాని అన్నారు. రానున్న రోజుల్లో ఇరు దేశాల మైత్రి గణనీయమైన ప్రగతి సాధిస్తుందన్న నమ్మకం తనకుందన్నారు. తమ దేశాల ప్రతినిధి బృందాలతో కలిసి చర్చలు ప్రారంభించడానికి ముందు ఇరువురు నేతలూ కొంతసేపు ఏకాంతంగా మాట్లాడుకున్నారు. 2023లో అధికారానికి వచ్చిన ముయిజ్జు చైనాతో సంబంధాలు పెంపొందించుకొని "ఇండియా ఔట్" విధానాన్ని అనుసరించారు. తాజాగా భారత్, మాల్దీవుల సంబంధాల పునరుద్ధరణను ఒక దౌత్య విజయంగా భావిస్తున్నారు. మాల్దీవుల రక్షణ కార్యాలయంపై మోదీ భారీ చిత్రాన్ని ప్రదర్శించడం ప్రధాని పర్యటనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్

**అక్షర రేఖ న్యూస్, జూలై 25, సిద్దిపేట ప్రతినిధి.** గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా జిలాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని. శానిటేషన్, సీజనల్ మరియు మంచినీటీ సమస్యలు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలను అందించడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర మహిళలు, బాలల సంక్షేమ, గిరిజన సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఉన్నతస్థాయి అధికారులతో కలిసి అకాల వర్షాలు, శానిటేషన్, సీజనల్ వ్యాధులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులకు దిశానిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామస్థాయి అధికారులు అందరు స్థానికంగా ఉండాలని, మండల, జిల్లా స్థాయి అధికారులు ప్రతిరోజు మండల, జిల్లాలో క్షేత్రస్థాయిలో పరిస్థితులను గమనిస్తూ అవాంఛనీయ సంఘటనలు తలెత్తిన సందర్భాల్లో, తక్షణ సహాయక చర్యలు అందించడానికి సిద్ధంగా ఉండాలి సూచించారు. భారీవర్షాలతో చెరువులు, కుంటలు తెగిపోవడం, రోడ్లు వంతెనలకు సమస్యలు తలెత్తడం వంటివి ఏర్పడినప్పుడు తాత్కాలిక లేదా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాల్లో ఎక్కడ మంచినీటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయిలో పంచాయిత్ రాజ్, మిషన్ భగీరథ అధికారులు పర్యవేక్షిస్తూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆర్డబ్ల్యూస్ అధికారులు వచ్చే రెండు నెలలు అప్రమత్తంగా ఉండాలని. వర్షాలతో రవాణా వ్యవస్థలో ఇబ్బందులు లేకుండా చూడాలని, గ్రామంలో ఏ సమస్య ఉన్నా వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డీపీఓ లు ప్రతిరోజూ గ్రామాలలో పర్యటించాలని, బురదగుంటలు మరియు నీటి నిలువ లేకుండా, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. వర్షపాతం అధికంగా ఉండే ప్రాంతాల్లో శానిటేషన్ సమస్యలు లేకుండా చూడాలని. క్లోరినేషన్, ఫాగింగ్ మిషన్ అందుబాటులో పెట్టుకోవాలని, ప్రతి వార్డు వారీగా శానిటేషన్ సిబ్బందిని బృందాలుగా విభజించి శానిటేషన్ పనులను యుద్ధప్రాతిపదికన చేయించాలని, జిల్లాలో దెబ్బతిన్న రోడ్ల వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందించడంతో పాటుగా పరిష్కారాలను చేపట్టాలని ఆదేశించారు. రోడ్లవెంట చెత్త పేరుకుపోయి నీరు నిల్వ ఉండకుండా ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పనులు చేపట్టాలన్నారు. వనమహోత్సవం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం సజావుగా జరగాలని, ఎక్కడ గ్యాప్ లేకుండా చూడాలని, రోడ్లపై మొక్కలు పడిపోవడం, మొదలైనవి జరిగినప్పుడు వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని. ఈత ప్లానిటేషన్ జరిగేలా చూడాలని. వనమహోత్సవం కార్యక్రమం క్రింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అధికారులతో మాట్లాడుతూ, చెరువులు, కెనాల్ల వద్ద నీరు ఉప్పొంగి ప్రవహించి ప్రమాదాలు జరగకుండా చూడాలని, వైద్యశాఖ అధికారులు ప్రతిరోజూ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని, అవసరమైన చోట ఫీవర్ సర్వేలు నిర్వహించాలని, వాటర్ స్టాగ్నేషన్ లేకుండా చూడాలని, అవసరమైన సహకారం కొరకు స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితి రాజ్, ఇరిగేషన్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మరియు డీపీఓ అధికారులు పాల్గొన్నారు.






## రక్తదానం ప్రాణదానంతో సమానం

: డాక్టర్ అనూష

రక్తదానం చేసిన అమర్నాథ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది



**అక్షర రేఖ సూర్యాపేట ప్రతినిది** రక్తదానం ప్రాణదానంతో సమానమని రక్తదానం చేయడం ద్వారా ఆ రక్తం ప్రాణపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడేందుకు ఉపయోగపడుతుందని అమర్నాథ్ మల్టీ స్పెషలిటీ చైర్పర్సన్, జనరల్ సర్జన్ డాక్టర్ అనంతుల అనూష అన్నారు. శుక్రవారం అమర్నాథ్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో ఆసుపత్రి సిబ్బంది 20మందిచే రక్తదానం చేయించి ఆ రక్తాన్ని సాయి బ్లడ్ బ్యాంకుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షకాలం కావడంతో సీజనల్ వ్యాధుల్లో భాగంగా డెంగ్యూబారిన పడే వారికి ప్లేట్లేట్లు పడిపోయే అవకాశముందని అలాంటి వారి కోసం ముందుగా రక్తాన్ని సేకరించడం జరుగుతుందన్నారు. ఆపదలో రక్తం కావాలంటే దొరకదు కాబట్టి తాము ముందుగా తమ సిబ్బందితో రక్తదానం చేయించి అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. అత్యవసర సమయాల్లో రక్తం అవసరమున్న వారు సాయి బ్లడ్ బ్యాంకు ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అఖిల్ నాయక్, డాక్టర్ జి.రాగినితో పాటు ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

## ప్రైవేట్ స్కూల్ మీద చర్యలు తీసుకోవాలి కాంగ్రెస్ నాయకుడు మరీదు గురుదత్తు



**బోనకల్ అక్షర రేఖ మండలంలో ప్రవేట్ పాఠాశాలలో జరిగే ఫీజు దోపిడీ గురించి** బోనకల్ మండలం విద్యాశాఖ అధికారి పుల్లారావు గారికి వివరించారు కొన్ని ప్రైవేట్ స్కూల్లో ( 25 సీట్లను పేద తరగతి విద్యార్థిని విద్యార్థులకి ఇవ్వాలి అని ప్రశ్నించారు. 1' క్లాస్ నుండి 10 వ తరగతి వరకు స్కూల్ యాజమాన్యాలు బుక్స్ మరియు టెక్స్ట్ బుక్స్ అమ్మకూడదుస్కూల్స్ బస్సులు వాటి ఫిట్నెస్ ని తనిఖీ, నిర్వహించాలని సేఫ్టీ ప్రమాణాలు బిల్డింగ్ సేఫ్టీ ప్రమాణాలు కొన్ని స్కూల్లో పాటించట్లేదని అడిగారు.స్కూల్ కి సంబంధించిన ఎలాంటి కార్యక్రమాలకి అయిన సరే పిల్లలు దగ్గర క్యాపిటేటివ్ అమౌంట్ ని వసూలు చేస్తున్నారని ఎక్కువ పిల్లల్ని ఆటోలో స్కూల్ కి తీసుకెళ్లే ఆ స్కూల్ యజమాని మీద చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు

## కే జీ బీ వీ హాస్టల్ ను సందర్శించిన ఎంపీడీవో



**అక్షర రేఖ న్యూస్ జూలై 26 ఆత్మకూర్** మండలంలోని బాలకిష్టాపూర్ గ్రామంలో కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని శుక్రవారం డ్రై డే సందర్భంగా ఎంపీడీవో శ్రీపాద సందర్శించారు. హాస్టల్ పరిసర ప్రాంతాన్ని పరిశీలించి కనీస సౌకర్యాలు మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. విద్యార్థుల భోజన వసతి బోధన పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. గతంలో పదవ తరగతి వరకు ఉన్న పాఠశాలను ఇంటర్మీడియట్ స్థాయికి పెంచడంతో విద్యార్థులకు డైనింగ్ స్లీపింగ్ సమస్యలు ఉన్నట్లు దృష్టికి వచ్చాయని ఆయన అన్నారు రిజిస్టర్ ప్రకారం మెనూ ఇవ్వాలని సూచించినట్లు తెలిపారు వర్షాకాలంలో విద్యార్థులు శుభ్రత ప్రమాణాలు పాటించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీరాంరెడ్డి పంచాయతీ కార్యదర్శి హరి రామ్ సాగర్ కస్తూర్బా గాంధీ పాఠశాల స్వప్న ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు

## రేవంత్ క్లియర్ కట్ పిక్చర్...

**హైదరాబాద్ :** మిగతా పార్టీల సంగతి ఎలా ఉన్నా.. కాంగ్రెస్ పార్టీలో పొలిటికల్ ఈక్వేషన్స్ చాలా సులభంగా మారిపోతుంటాయి. అప్పటిదాకా పార్టీ జెండా మోసిన వాళ్లు.. పార్టీ గద్దె కట్టినవాళ్లు.. కేసులు ఎదుర్కొన్న వాళ్ళు పక్కకు వెళ్లి పోతారు. మధ్యలో వచ్చినవాళ్లు.. లాబీయింగ్ చేసినవాళ్లు.. పార్టీ పెద్దల అవసరాలు తీర్చిన వాళ్ళు ఒక్కసారిగా మందు వరుసలోకి వస్తారు. ఇదేదో మేము చేస్తున్న ఆరోపణ కాదు. ఇటీవల కాలంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని.. ఆ పార్టీలో పని చేస్తున్న సీనియర్ నాయకులు అంటున్న మాట. సరే ఇప్పుడు రాజకీయాలు అనేవి పూర్తిగా డబ్బుమయం అయిపోయాయి. పార్టీ పెద్దల అవసరాలు తీర్చిన వాళ్లకే పీఠాలు దక్కుతున్నాయి. కాంగ్రెస్ మాత్రమే కాదు, అన్ని పార్టీలలో పరిస్థితి దాదాపు ఇలానే ఉంది. ఇక ప్రాంతీయ పార్టీలో అయితే ఆ లెక్కలు వేరే విధంగా ఉంటాయితెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. రేవంత్ ముఖ్యమంత్రి అ కొనసాగుతున్నారు. అధిష్టానం పెట్టిన అనేక శల్య పరీక్షలు దాటుకుని ఆయన ఇక్కడదాకా వచ్చారు. ఇప్పుడిప్పుడే పరిపాలన మీద తన పట్టును నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇందులో కొన్ని వైఫల్యాలు ఉండవచ్చు.. కొన్ని సానుకూలతలు ఉండవచ్చు. కాకపోతే మీడియా కావాల్సింది వైఫల్యాలు మాత్రమే. ఎందుకంటే మీడియా అనేది పాజిటివిటీకి దూరంగా ఉంటుంది. మీడియా లక్షణం కూడా అదే.. ఇక ప్రస్తుతం రేవంత్ ఢిల్లీలో ఉన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఢిల్లీ వెళ్లడం ఇది 49వ సారి. ఆయన ఒక ముఖ్యమంత్రి కాబట్టి.. కేంద్రంతో సంప్రదింపులు ఉంటాయి కాబట్టి వెళ్తున్నారు. అందులో తప్పు పట్టడానికి లేదు. తప్పు అని చెప్పడానికి లేదు. ఆయనేం గులాబీ దళపతి కాదు కదా.. పైగా తను డెమొక్రటిక్ అని చెబుతున్నాడు కాబట్టి తెలంగాణ ముఖ్యమంత్రికి అది తప్పదు.ఢిల్లీ వెళ్ళిన ప్రతిసారి రేవంత్ కాంగ్రెస్ పెద్దలను కలుస్తున్నప్పటికీ.. ఎందుకో రాహుల్ ఈ మధ్య రేవంత్ మీద అలక పూనినట్టు కనిపిస్తున్నాడు. ఎలాగూ గులాబీ పార్టీ మీడియా.. ఆ పార్టీ నాయకులు ఈ వ్యవహారాన్ని నెగిటివ్ గానే చూస్తారు. అవకాశం దొరికింది కాబట్టి ఇంకా పెట్రోల్ పోస్తారు. ఆ మంటల్లో రాజకీయాలను చేస్తుంటారు. పైగా అధికారం పోయిన తర్వాత గులాబీ పార్టీ అత్యంత ప్రజాస్వామిక లక్షణాలను పుణికి పుచ్చుకుంటున్నది. అందువల్లే తెలంగాణ ముఖ్యమంత్రి తీరు నియంతలాగా ఉందని చెబుతోంది.. పాపం అధికారంలో ఉన్నప్పుడు భారత రాష్ట్ర సమితి ఎలా

# లంచం డిమాండ్ చేసిన పారిశుద్ధ్య కార్మికుల ను విధుల నుంచి తొలగించిన

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి/రామగుండం, జూలై 25: (అక్షర రేఖ జిల్లా ప్రతినిధి)** లంచం డిమాండ్ చేసిన ఔట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికులను విధుల నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి లో శుక్రవారం ఆకస్మిక తనిఖీ సమయంలో ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ ఏజేన్సీ ద్వారా పారిశుధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న హనుమంతు, లావణ్య రోగుల నుంచి లంచం డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు ఇవ్వని పేషెంట్ బెడ్ల వద్ద క్లీనింగ్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు రోగుల ఫిర్యాదు ద్వారా తెలుసుకున్న కలెక్టర్ వెంటనే సంబంధిత ఔట్ సోర్సింగ్ సిబ్బంది సర్వీసులను టెర్మినెట్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య సిబ్బంది హనుమంతు, లావణ్య లను ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో అనుమతించడానికి వీలులేదని కలెక్టర్ గోదావరిఖని జనరల్ ఆసుపత్రి వైద్య సూపరింటెండెంట్ ను ఆదేశించారు. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య వసతులను పూర్తి ఉచితంగా అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుంటే ఇటువంటి ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఆ లక్ష్యానికి తూట్లు పొడుస్తూ పేద రోగులను ఇబ్బందులకు గురి చేస్తూ జిల్లా యంత్రాంగానికి అవమానకర పరిస్థితులు తీసుకువచ్చారని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగుల దగ్గర నుంచి డబ్బులు డిమాండ్ చేసే సిబ్బంది ఇంకా ఎవరైనా ఉంటే గుర్తించి విధుల నుంచి తొలగించాలని లేనిపక్షంలో ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని కలెక్టర్ సంబంధిత ఏజెన్సీ వర్గాలను హెచ్చరించారు.

# వర్షాల నేపథ్యంలో జాగ్రత్త లు పాటించండి

: మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

9391942254

ఇబ్బందులు ఎదురైతే ఫోన్ చేయండి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, జూలై 25(అక్షర రేఖా న్యూస్):** జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో... అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్.9391942254 24/7 పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు భారీ వర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్కు9391942254 సమాచారం అందించాలాని కలెక్టర్ తెలిపారు . వర్షాల వల్ల ముంపుకు గురైన ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేలా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు

# ప్రభుత్వం వికలాంగుల పక్షాన పింఛన్ పెంచి పెంచుతామన్న మాట ప్రకారం పింఛన్ తక్షణమే ఇచ్చి ఆదుకోవాలి

:మెదక్ జిల్లా అధ్యక్షులు బాచుపల్లి పాండు



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, జూలై 25(అక్షర రేఖా న్యూస్):** మెదక్ జిల్లా కేంద్రంలో శ్రీ సాయి బాలాజీ గార్డెన్ లో వీహెచ్పీఎస్ వికలాంగుల అనుబంధా సంఘాల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విహెచ్పిఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు బాచుపల్లి పాండు అధ్యక్షున జరిగిన సమావేశం సందర్భంగా. ముఖ్య అతిథులు హాజరైన దండు శంకర్. వీహెచ్పీఎస్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ అన్ని వర్గాల దివ్యాంగులకు ప్రభుత్వం వికలాంగుల పక్షాన పింఛన్ పెంచి పెంచుతామన్న మాట ప్రకారం పింఛన్ తక్షణమే ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఇటి సమావేశంలో మెదక్ జిల్లా ఇన్చార్జిలు బొజ్జ సైదులు బొంజుర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు ఈనెల 28న మెదక్ లో సాయి బాలాజీ గార్డెన్ లో వికలాంగులు మరియు అనాధ వృద్ధులు వితంతుల బీడీ చేనేత కార్మికుల. ఇటీ సమావేశానికి ముఖ్య అతిథులు పద్మశ్రీ మన్నే శ్రీ మందకృష్ణ మాదిగ గారు వచ్చేస్తున్నారన్నారు ప్రభుత్వం ప్రస్తుతం ఇచ్చే పింఛన్ వికలాంగులకు 4000 నుండి 6000 వరకు వృద్ధులు వితంతువులకు 2000 నుండి 4000 వరకు ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకొని పింఛన్ పెంచాలని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల వికలాంగులు చేస్తున్నటువంటి డిమాండును తక్షణమే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు లేకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు జరగబోయే మహాసభను ప్రతి వికలాంగులు వృద్ధులు వితంతులు ప్రతి గ్రామాల నుండి వచ్చి విజయవంతం చేయాలని అన్నారు మరియు జరగబోయే వచ్చేనెల ఆగస్టు 13 న, చలో హైదరాబాద్ ను. వికలాంగులం అందరం మాకు హక్కు కలిగినటువంటి పింఛన్ మహా గర్జన విజయవంతం కొరకు ప్రతి ఒక్కరు వికలాంగుల కొరకు కృషి చేయాలని హైదరాబాద్ వరకు వృద్ధులు వితంతువులు వికలాంగులను జన సమీకరణ కొరకు ప్రతి గ్రామాల మండల నుండి పెద్ద ఎత్తున హైదరాబాద్ కు చేరుకోవాల్సిన అవసరం ఉందన్నారు ఎమ్మార్పీ మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మెదక్ జిల్లా మహాజన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షులు ఉషన్నగళ్ళ మురళి మెదక్ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు ఆస్తారుగల బాలరాజ్ మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు శివన్న గారి ఎల్లేష్ జిల్లా అధికార ప్రతినిధి ఎన్నెల్లి సుధాకర్ మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్సెటి రవి. కళామండలి అధ్యక్షులు పుల్లేరా రమేష్ రావెల్లి కృష్ణ విహెచ్పిఎస్ వికలాంగుల నాయకులు చిప్ప కృష్ణ సుడిగళ్ల భూమయ్య సంజీవులు రమేష్ మన్నె రమేష్ కుమార్

## అమ్మవారికి ఒడిబియ్యం సమర్పణ



**జమ్మికుంట, జూలై 25, అక్షర రేఖ :** భక్తులకు శ్రావణ మాస శుభాకాంక్షలతో శుక్రవారం మొదటి శ్రావణ శుక్రవారం సందర్భంగా అతి పురాతణమైన శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మలగుడి జమ్మికుంట లోని భక్తులు మహిళలు మరియు అన్నపూర్ణ సేవా సమితి, భవాని భజన మండలి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వార్లకు ఓడి బియ్యం సమర్పించిన్నారు. మహాదేవునికి పంచామృతాలతో అభిషేకం చేశారు. సాయంత్రం అన్నపూర్ణ విశాలాక్షి అమ్మవారు మరియు భద్రకాళి అమ్మవార్లకు ప్రీతి పాత్రమైన కదంబ పుష్పాలతో అమ్మవారికి అష్టోత్తరంతో కదంబ పుష్పాలు సమర్పించారు. మహిళలు లలితా సహస్ర నామ స్తోత్రం మరియు విష్ణు సహస్రనామం మరియు శివ చాలీసా పారాయణం చేశారు. తదనంతరం భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు మండలేముల వేణుగోపాల్ శర్మ తీర్థ ప్రసాద వితరణ చేశారు.

## సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ల వంటివి పేదల ఆత్మగౌరవం పెంచే కార్యక్రమం


: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, జూలై 25(అక్షర రేఖా న్యూస్):** రేషన్ కార్డు ప్రతి ఒక్క పౌరునికి. ప్రామాణికం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి. కౌడిపల్లి మండలం రైతు వేదికలో ఆహార భద్రత కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ల వంటివి పేదల ఆత్మగౌరవం పెంచే కార్యక్రమాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శుక్రవారం నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలో కౌడిపల్లి మండలం రైతు వేదికలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గం పరిధిలో ఇప్పటివరకు 2508 కొత్త రేషన్ కార్డులు జారీ చేయగా, వీటితోపాటు 10 వేల 500 మంది సభ్యులను రేషన్ కార్డులలో చేర్చడం జరిగిందన్నారు జిల్లాలో 87,491 మంది రైతులు ఖాతాల్లో 645 కోట్లు రూపాయలు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు నర్సాపూర్ నియోజకవర్గంలో 28,790 మంది రైతుల సంబంధించి 211 కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డు ప్రతి ఒక్క పౌరునికి. ప్రామాణికం గా చెప్పుకోవచ్చు అన్నారు ఈనెల 25 నుండి 10వ తారీకు వరకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం శుభపరిణామం అన్నారు అనేక సంక్షేమ పథకాలకు ఆధారం రేషన్ కార్డు అన్నారు, సీఎంఆర్ఎఫ్ రాజీవ్ ఆరోగ్యశ్రీ వీటన్నిటికీ రేషన్ కార్డు తలమానికమన్నారు వడ్డీ లేని రుణాలు. నర్సాపూర్ నియోజకవర్గంలో మహిళలందరికీ అందించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ ,తాసిల్దార్ శ్రీనివాస్ సంబంధిత ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్టోరీ ఐటెం 6 ఫోటోలు వాడగలరు





## రామగిరి ఖిల్లాలో ఘనంగా శ్రావణ సందడి ప్రారంభం

**శని, సోమవారాలలో ఉత్సవాలు**

**ఏటా ఏటా పెరుగుతున్న భక్తుల సందడి**

**పెద్దపల్లి/సెంటినరీ కాలనీ : జూలై 25 (అక్షర రేఖ జిల్లా ప్రతినిధి)** ఆ దుర్గం అద్భుత కళా సంపదకు నిలువెత్తు నిదర్శనం.... నాటి శిల్పుల నైపుణ్యానికి తార్కాణం... ఆహ్లాదపరిచే ప్రకృతి రమణీయ దృశ్యాలు ఓవైపు... ఉల్లాసాన్ని పంచే సెలయేటి గలగలలు, అబ్బురపరిచే కళాఖండాలు మరోవైపు... రాజుల ఏలుబడిలో శతాబ్దాల చరిత్ర కలిగిన రామగిరి ఖిల్లా... ప్రాచీన కళావైభవాన్ని చాటుతూ నేటికి పర్యాటకులను అలరిస్తూ విర జిల్లుతోంది.... కాకతీయుల కాలం శిల్ప కళాపోషణకు పెట్టింది పేరుగా ఉండేది. వీరి పరిపాలనలోనే రామగిరి దుర్గంపై అపురూప కట్టడాలు నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. లక్ష్మణుడు, ఆంజనేయుడితో పాటు సీతా సమేతుడైన శ్రీరామచంద్రుడు వనవాస సమయంలో రామగిరి దుర్గం పై విడిది చేసినట్లు స్థానికులు కథలు.. కథలుగా చెబుతారు. దీంతో రామగిరి పర్యాటక కేంద్రంగానే కాక ఆధ్యాత్మిక కేంద్రం గాను భాసిల్లుతోంది... 200 రకాలకు పైగా వనమూలికలను కలిగివున్న ఈ ఖిల్లా ఆయుర్వేద వైద్యానికి మూల కేంద్రం గా పేరొందింది. చారిత్రాత్మక నేపథ్యం తో...ఎంతో ప్రే "ముఖ్యతను సంతరించుకొని... తెలంగాణ ప్రాంతంలో విశిష్టమైన పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన రామగిరి మండలం రత్నాపూర్ - బేగంపేట పరిధిలోని రామగిరి ఖిల్లా విశేషాలు ఇవే..."చారిత్రక నేపథ్యం.."క్రీ?శ 1 వ శతాబ్దంలో రామగిరి కోటను నిర్మించారు. ఈ ప్రాంతాన్ని గౌతమీపుత్ర శాతకర్ణి, పులోమావి పాలించినట్లు పెద్దబొంకూర్, గుంజపడుగు గ్రామాల్లో పురావస్తు శాఖ తవ్వకాల్లో బయటపడిన ఆధారాలు తెలుపుతున్నాయి. చంద్రగుప్తుడు, బిందుసారుడు, అశోకుడు ఈ దుర్గాన్ని అభివృద్ధి పరిచారని చరిత్ర చెబుతుంది. క్రీ.శ 1158లో చాళుక్య గుండ రాజును ఓడించి కాకతీయులు రామగిరి దుర్గాన్ని స్వాధీనపరుచుకున్నారు. రామగిరి ఖిల్లాను ప్రతాప రుద్రుడు 1195 వరకు పాలించినట్లు ఓరుగల్లు మంత్ర కూటముల శాశనాలు తెలియపరుస్తున్నాయి. అనంతరం 1442 లో బహమనీ సుల్తానులు. ఆక్రమించుకోగా వారి నుంచి రెడ్డి రాజులు స్వాధీనం చేసుకున్నట్లు చారిత్రక ఆధారాలున్నాయి. అటుపిమ్మట 1595లో మొఘలాయిల స్వాధీనంలోకి వెళ్లింది. 1606లో గోల్కొండ నవాబులు ఈ దుర్గాన్ని తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. వారి నుండి మహమ్మదీయులు వశపరుచుకుని నైజాం కాలం వరకు పాలించినట్లు చరిత్ర చెబుతుంది. అప్పట్లో రామగిరి కోటకు ఇరువైపులా తొమ్మిది ఫిరంగులు 40 తోపులు ఉండేవి. కాలక్రమంలో వాటి సంఖ్య కుదించుకుపోయింది. ప్రస్తుతం కేవలం ఒక్క ఫిరంగి మాత్రమే ఉంది. "సంగీత, నృత్య కళలకు ఆనవాలు" పౌరాణికంగా కూడా రామగిరి ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. శ్రీరామచంద్రుడు వనవాసం సమయంలో ఇక్కడికి వచ్చి తపస్సు చేసి ఇక్కడ శివలింగం ప్రతిష్ఠించినట్లు పురాణాలు చెబుతున్నాం '.ఈ కోటపైన సీతా సమేత శ్రీరాముడు, హనుమాన్ విగ్రహాలతో పాటు నంది విఘ్రమం కూడా ఉంది. శ్రీరాముని విగ్రహం వున్న చోట సుమారు 1000 మంది తల దాచుకునేంత విశాల ప్రదేశం ఉండడం విశేషం. రాజుల పాలనలో రామగిరి ఖిల్లా పరిసర ప్రాంతానికి రామగిరి పట్టణం అనే పేరు వచ్చింది. చుట్టు ప్రక్కల గ్రామాలన్ని వాడలుగా ఉండేవని అంటారు. రాజుల ఆస్థానంలో సంగీత నృత్యకళాకారులుండే ప్రాంతాన్ని భోగం వాడ అనే వారట. కాలక్రమేణా అది బోగంపేట గా మారింది. శ్రావణ మాసంలో పర్యాటకుల సందడి.... వర్షాకాలంలో పచ్చదనం పరుచుకోవడంతో... ప్రతి శ్రావణ మాసంలో రామగిరి ఖిల్లా పై పర్యాటకుల సందడితో ఆహ్లాదకర వాతావరణం ఉంటుంది. రామగిరి దుర్గంపై ప్రకృతి అందచందాలను తిలకిస్తూ పర్యాటకులు మైమరచిపోతారు. ఆయుర్వేద వైద్యులు ఈ ఖిల్లాపై విలువైన వనమూలికలను సేకరిస్తారు. తెలంగాణ ప్రాంతంలో ప్రాచీన కళా సంపదకు నిలయమైన రామగిరిఖిల్లా ఇంకా ఎంతో అభివృద్ధి చెందాల్సి ఉంది. పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని పాలకులు చెబుతున్న నేటికి ఆచరణకు అమలు కాలేదు. కాకతీయుల కాలంలో రామగిరిపై నిర్మించిన రామగిరి కోట శిల్ప కళా సంపదతో శోభిల్లుతోంది. పర్యాటకులకు ఆహ్లాదపరుస్తూ అలరిస్తోంది. కాకతీయుల శిల్ప సాంస్కృతిక సంపదకు తార్కాణంగా నిలుస ...శ్రావణ మాసంలో వచ్చే భక్తులకు. సందర్శకులకు నిలయంగా మారింది. ఇక్కడి నిర్మింపజేసిన రాతి కట్టడాలు అప్పటి శిల్పకళా నైపుణ్యాన్ని చాటుతాయి. రాతిపై చెక్కిన సుందర దృశ్యాలు పర్యాటక లలను మంత్ర ముగ్ధలను చేస్తుంది. వనవాసంలో రామగిరిపై రామచంద్రుడు.... వనవాసం కాలంలో శ్రీరాముడు రామగిరిపై కొద్దిరోజులు కుటీరం ఏర్పరుచుకుని సీతా లక్ష్మణులతో ఉన్నారని పెద్దలు చెబుతారు. ఈ ఖిల్లాపై సీతారామలక్ష్మణులు సంచరించినట్లు చెప్పబడుతున్న కొన్ని ఆనవాళ్లు ఇప్పటికీ చెక్కుచెదరకుండా పర్యాటకులకు దర్శనమిస్తాయి. ఖిల్లా పైన గల బండరాతిపై శ్రీరాముని పాదాలు, సీతాదేవి స్నానమాచరించిన కోలనుతో పాటు శ్రీరామునితో సంచరించిన ఆంజనేయుని విగ్రహం కూడా నెలకొల్పబడింది. "నాటి వాడలు... నేడు పల్లె పిలువబడిన రామగిరి దుర్గం చుట్టుపక్కల ప్రాంతాలు నేడు పల్లెసీమలు గా మారాయి. వాడల యొక్క విశిష్టతను బట్టి నేటికి ఆ గ్రామాల పేర్లు అలాగే కొనసాగ తుండడం విశేషం. రత్నాలు విక్రయించే వీధిని రత్నాపూర్ మహ్మదీయుల కాలంలో బేగంలు నివాసం ఉండే ప్రాంతం నేడు బేగంపేట గా పిలవబడుతోంది. అదే విధంగా పోతన పేరుతో ఉన్న వాడ ను పోతారంగా, ఆయన తల్లి లక్కమాంబ పేరుతో ఉన్న అని, శుక్రవారం సంత జరిగే చోటును శుక్రవారం పేట అని ఆదివారం సంత జరిగే చోటు ఆదివారంపేటగా, మైదపుపిండి విసురు రాళ్ళు ఉండే చోటుకు మైదంబండ గా, గుండరాజు పేరున గుండారం అనే పేర్లు వాడుకలోకి వచ్చినట్లు స్థానికులు చెబుతారు. దుర్గంలో చూడాల్సిన ప్రదేశాలు..... రామగిరి దుర్గం అంతర్భాగంలో సాలుకోట, సింహాల కోట, జంగే కోట, ప్రతాప రుద్రుల కోట, అశ్వశాల కోట, కోలువు శాల, మొఘల్ల, చెరశాల, గజశాల, భజనశాల, సభాస్థలి వంటి వాటితో పాటు చెక్కర బావి, సీతమ్మ బావి, పసరుబావి, సీతమ్మకోలను, రహస్య మార్గాలు, సొరంగాలు లాంటి అనేక ప్రదేశాలు పర్యాటకులను ఇట్టే మైమరిచిపోయేలా చేస్తాయి. "రామగిరి చరిత్ర వెలుగులోకి వచ్చిన విధం":- రామగిరి చరిత్రను వెలుగులోకి తీసుకురావడానికి పలువురు రచయితలు ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి రామగిరి చరిత్రను పుస్తకరూపంలో ప్రచురించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగపేటకు చెందిన యరబాటి బాబురావు, కమాన్పూర్ మండలానికి చెందిన మాధవరావు, బలరాందాస్లు 'రామగిరి మహత్యం పేరుతో ఓ గ్రంథాన్ని రాశారు. వీరికంటే ముందు రామగిరి చరిత్రను వెలికితీసిన ఘనత ఆర్. బాల ప్రసాద్ కు దక్కుతుందంటారు. "కళ తప్పుతోందా..? గత చరిత్ర వైభవానికి సజీవ సాక్ష్యమైన రామగిరిఖిల్లా... ప్రభుత్వం, పురావస్తు శాఖల నిర్లక్ష్యం మూలంగా కళావిహీనమవుతోంది. ప్రాచీన సంస్కృతికి, కళా వైభవానికి అద్దం పట్టిన ఇక్కడి కట్టడాలు కాలగం కలిసి పోయే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా ఈ కళా సంపద కనుమరుగు కాకుండా ఈ చారిత్రాత్మక కళా సంపదను పరిరక్షించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది. ఇదిలా ఉండగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అప్పటి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి విద్యాసాగర్రావు పాదయాత్ర చేపట్టి రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, అదే విధంగా పలు ప్రభుత్వాలు మారుతున్న పర్యాటక కేంద్రంగా మాత్రం మారడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది అరుదైన కళాసంపదను కాపాడాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఖిల్లాకు వెళ్లాలంటే... కరీంనగర్ నుండి మంథని రహదారిలోని 58 కిలోమీటర్ల దూరంలో రామగిరిఖిల్లా ఉంటుంది. బేగంపేట క్రాస్ రోడ్డు నుంచి బేగంపేట గ్రామంలోకి వెళ్లి రామగిరి ఖిల్లాకు చేరుకోవచ్చు. అదే విధంగా రత్నాపూర్ గ్రామం నుంచి కూడా రామగిరి ఖిల్లా ప్రాంతంకు చేరవచ్చు. ప్రతి శ్రావణ మాసంలోని శని, సోమ వారాల్లో ఖిల్లాపైకి ఉత్సవాలు జరుగుతుంటాయి. కాకతీయుల కాలంలో రామగిరిపై నిర్మించిన రామగిరి కోట శిల్ప కళా సంపదతో శోభిల్లుతోంది. పర్యాటకులకు ఆహ్లాదపరుస్తూ అలరిస్తోంది. కాకతీయుల శిల్ప సాంస్కృతిక సంపదకు తార్కాణంగా నిలుస్తూ... శ్రావణ మాసంలో వచ్చే భక్తులకు, సందర్శకులకు నిలయంగా మారింది. మిగతా సీజన్ల కంటే శ్రావణమాసంలోనే ఇక్కడికి వచ్చే భక్తుల సంఖ్య అధికంగా ఉంటుంది. దీనికి ఈ సీజన్ లో దట్టంగా పరుచుకునే పచ్చదనం ఒక కారణమైతే... శ్రావణ మాసంలో ఇక్కడ పూజలు చేయడానికి పురోహితులు కూడా అందుబాటులో ఉండటం మరో కారణం.

## తెలంగాణలో పీజీ ఈసెట్, లాసెట్ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదల

**తరిగోప్పుల: జనగామ జిల్లా (అక్షర రేఖ) జూలై:25** తరిగోప్పుల : తెలంగాణలో పీజీ ఈసెట్ (టీజీ పీజీసిఈటీ), లాసెట్-2025 (టీజీ ఎల్ ఏ డబ్లు సి ఈ టి) అడ్మిషన్ల షెడ్యూల్ విడుదలైంది. ఈనెల 26న ఈ రెండింటికి నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఆగస్టు 1 నుంచి 9 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించారు. 11, 12 తేదీల్లో మొదటి విడత వెబ్ ఆప్షన్లు, 16న సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. ఆగస్టు 18 నుంచి 21 వరకు కళాశాలల్లో విద్యార్థులు రిపోర్టు చేయాల్సి ఉంటుంది. లాసెట్ అడ్మిషన్లకు ఆగస్టు 4 నుంచి 14 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇచ్చారు. 16, 17 తేదీల్లో వెబ్ఆప్షన్లు, 22న సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. 22 నుంచి 25 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం కల్పించారు.

## మరో మూడు రోజులు భారీ వర్షాలు

**గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి**



**తరిగోప్పుల: జనగామ జిల్లా (అక్షర రేఖ) జూలై:25** తరిగోప్పుల మండలంలోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ అధికారుల కోరారు. విద్యుత్ స్తంభాలను, కరెంటు తీగలను, ట్రాన్స్ ఫార్మర్లను తాకవద్దు. రోడ్లపై వెళ్లేటప్పుడు మ్యాన్ హోల్స్, డ్రైనేజీలను గమనించండి. ఉద్ధృతంగా ప్రవహించే చెరువులు, వాగుల వద్దకు వెళ్లవద్దన్నారు. కూలిపోయే స్థితిలో ఉన్న పాత గోడలు, ఇండ్లలో ఉండవద్దు. వర్షం పడేటప్పుడు చెట్ల కింద నిలబడడం, కూర్చోవడం చేయవద్దు, చిన్న పిల్లలను ఆరుబయట ఆడుకోవడానికి పంపించవద్దు అన్నారు. ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచనలు ఇవ్వడం జరిగింది.

## సి పి ఐ జిల్లా కార్యదర్శిగా కె విజయ రాములు

**మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నిక**



**అక్షర రేఖ న్యూస్ జులై 26 ఆత్మకూర్** పట్టణంలోని ఎం జి గార్డెన్ హాల్ లో సిపిఎం తృతీయ జిల్లా మహాసభలు విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో శుక్రవారం స్థానిక ప్రతి గృహంలో విలేకరులతో మాట్లాడారు. మహాసభలను విజయవంతం చేయడం మూడవసారి జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నందుకుప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కొత్తగా ఏర్పడిన మండలాలు జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, జిల్లాలో వలసలు నివారించాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, సున్నాపురాయి పరిశ్రమ ఏర్పాటు కోల్డ్ స్టోరేజ్ ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మాణం చేపట్టాలని పలు ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని తీర్మానం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. లేనియెడల సిపిఐ ఆధ్వర్యంలో పోరుబాట చేయబడతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నూతన కౌన్సిల్ సభ్యులు పి శ్రీహరి, సీఎం శెట్టి అబ్రహం భాస్కర్ ఉన్నారు.

## కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీ ...



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, జూలై 25(అక్షర రేఖా** న్యూస్): వైద్య సేవలో జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు బాగుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం కొల్చారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవ గురించి. వైద్య సిబ్బందిని ఆరా తీశారు. ఆస్పత్రిలోని రికార్డులు, రిజిస్టర్లు, గదులు, వార్డులను పరిశీలించారు. వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయో రోగులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు అందుబాటులో ఉంటూ సరైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు


## గో గ్రీన్... బీ క్లీన్.. సేవ్ లైఫ్నారాయణలో వన మహోత్సవం

**కర్నూలు :** స్థానిక ఆదోని నారాయణ పాఠశాలలో ఈరోజు వన మహోత్సవ కార్యక్రమమును నారాయణ పాఠశాల ఏజీఎం అయినటువంటి రమేష్ కుమార్ అధ్యక్షతన, ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదోని తాలుకా త్రీ టౌన్ ఏఎస్ఐ శివప్రసాద్ పాల్గొని, చెట్లను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ సమస్త జీవకోటికి ప్రాణదారమైనటువంటి చెట్లను గురించి ఉపన్యాసం ఇవ్వడం జరిగింది. తదనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ నీటికి ఆధారమైన కొండలు, నదులు, సముద్రాలు,సరస్సులు, చెరువులు,మొదలైన అన్నిటిని ఈ చెట్లు రక్షిస్తాయి, అలాగే మనిషి చేసే కాలుష్యం అంతటినీ తమ హృదయంలో దాచుకొని స్వచ్ఛమైన గాలిని మనకు ఇస్తాయని, అలాంటి చెట్లను రక్షించే బాధ్యత మనందరి మీద ఉందని తెలిపారు. విద్యార్థులతో గో గ్రీన్ సేవ్ లైఫ్, చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదాలను పలికిస్తూ పాఠశాల నుండి ఎమ్మిగనూరు సర్కిల్ వైపుగా వెళ్లి మరియు అక్కడి నుండి ఆర్ట్స్ కాలేజ్ వరకు వెళ్లి పాఠశాలకు రావడం జరిగింది. ఈ ర్యాలీ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

## డ్రగ్స్ వినియోగిస్తూ దొరికిన 14 మందిని పోలీసులు ఏం చేశారంటే?

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో డ్రగ్స్ తీసుకున్నట్టు పోలీసుల ముందు అంగీకరించిన 14 మంది... ఇప్పుడు తమ జీవితాలను మార్చుకునే దిశగా ముందుకు అడుగులు వేస్తున్నారు. శిక్ష కాకుండా తాము మారే విధంగా చికిత్స అందించాలని వారు పోలీసులను అభ్యర్థించారు. హైదరాబాద్‌లో డ్రగ్స్ తీసుకున్నట్టు అంగీకరించిన 14 మంది శిక్షకు బదులుగా చికిత్సను

## శంకరంపేట్ ఆర్ మండల కాంగ్రెస్ నాయకులు మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరిక



మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, జూలై 25(అక్షర రేఖా న్యూస్): శంకరంపేట ఆర్ మండలం మదూరు పిఎసిఎస్ వైస్ చైర్మన్. బిమరి. యాదగిరి, డైరెక్టర్ లు విట్టల్ నాయక్,శ్రీశైలం శుక్రవారం నాడు మెదక్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం. పద్మ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాదులోని కోకాపేటలో మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు హరీష్ రావు వారికి కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు గారు మాట్లాడుతూ.. స్థానిక సమరంలో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరాలి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు 420 హామీలు 6 గ్యారంటీలు ఇచ్చిందని,వాటి అమలులో విఫలమైందని మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. స్థానిక ఎన్నికలు కైవసం చేసుకోవడానికి నాయకులు కార్యకర్తలు సైనికుల పనిచేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సమన్వయంతో కష్టపడి పనిచేయాలని సూచించారు. మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలోనే ఇంత ప్రజావ్యతిరేకత మూట కట్టుకున్న ప్రభుత్వం ఎక్కడ లేదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన ఏ ఒక్క పనిని కూడా కాంగ్రెస్ సర్కారు కొనసాగించకపోగా ఎన్నికల సమయంలో పార్టీ ఇచ్చిన హామీలను ఇంకా ప్రారంభించలేదని విమర్శించారు. స్థానికల సంస్థల ఎన్నికల ప్రజలను మరోసారి మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమైందని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటా ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. కెసిఆర్ హయంలో రైతుబంధు నాట్లప్పుడు పడేదని, కానీ ఇప్పుడు ఓట్లప్పుడు మాత్రమే పడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలని అందుకోసం ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని కోరారు.ఈ చేరిక కార్యక్రమంలో శంకరంపేట మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి. రాజు, మడుర్ పిఎసిఎస్ చైర్మన్ కొంసాని శ్రీనివాస్ రెడ్డి, మెదక్ జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఎం లావణ్య రెడ్డి,మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, నాయకులు సుధాకర్, రమేష్ చందర్ తదితరులు ఉన్నారు.

## వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి .

**... సీఐ ఏడవెల్లి శ్రీనివాస్ రెడ్డి... ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్....**




**రఘునాథపల్లి/ అక్షర రేఖ) జులై :25** రానున్న రెండు మూడు రోజుల్లో భారీ వర్షాల కారణంగా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని... అవసరమైతే తప్ప బయటికి రాకూడదని జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి... సబ్ ఇన్స్పెక్టర్ దూదిమెట్ల నరేష్ యాదవ్ సూచించారు.శుక్రవారం వారు మాట్లాడుతూ.. విద్యుత్ స్తంభానికి,విద్యుత్తు పరిసరాలకు దూరంగా ఉండాలని అన్నారు. వాహనదారులు రోడ్డుమీద అత్యంత వేగంగా ప్రయాణించవద్దని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కల్వర్టుల పరిసర ప్రాంతంలో ఉండవద్దని కొరరు, యువకులు చెరువులు వాగుల్లో చేపలు పట్టేందుకు వెళ్ళావద్దన్నారు. గొర్ల కాపర్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.చెట్ల కింద ఉండరాదు అని. రైతులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్ళేటప్పుడు కరెంటు మోటార్లతో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అత్యవసర సమయంలో సాయం కొరకు డయల్ 100 ద్వారా పోలీసులను సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# అయ్యప్ప సొసైటీలో ఇష్టారాజ్యంగా భారీ అక్రమ భవన నిర్మాణాలు

-జీహెచ్ఎంసీ నిబంధనలు బేఖాతర్ చేస్తూ కొనసాగిస్తున్న నిర్మాణాలు
-టౌన్‌ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా తూట్లు..
-బిల్డర్లు, టౌన్‌ప్లానింగ్ అధికారుల పరస్పర సహకారాలతో భారీగా నిర్మాణాలు
-అక్రమ నిర్మాణాలపై సర్కిల్ 21 టౌన్‌ప్లానింగ్ అధికారుల చర్యలు కరువు
-జోనల్ కమిషనర్ స్పందించి చర్యల ు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు

**శేరిలింగంపల్లి, అక్షరరేఖ, జూలై25:** శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో భారీ అక్రమ భవన నిర్మాణాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుంది. జీహెచ్ఎంసీ నిబంధనలను తుంగలో తొక్కుతూ బిల్డర్లు, భవన నిర్మాణదారులు అనుమతులకు మించి ఎలాంటి సెట్ బ్యాక్‌లు లేకుండా బహుళ అంతస్తుల భారీ భవనాలను నిర్మిస్తున్నారు. పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే జీహెచ్ఎంసీ సర్కిల్ 21 చందానగర్ టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడం శోచనీయమని, కేవలం బిల్డర్లు, టౌన్‌ప్లానింగ్ అధికారులతో కుమ్మక్కై ఇష్టారాజ్యంగా భవనాలు నిర్మించడం పట్ల జీహెచ్ఎంసీకి పెద్ద మొత్తంలోనే ఆదాయానికి గండి పడుతుందని స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. టౌన్‌ప్లానింగ్ అధికారుల అండదండలతో కనీస సెట్ బ్యాక్ లు వదలకుండా, కేపాసిటీకి మించి స్టిల్ట్ ప్లస్ 6, 7 అంతస్తుల భారీ భవన నిర్మాణాలు చేపడుతూ బిల్డర్ల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నాయని, చర్యలు తీసుకోవాల్సిన టౌన్‌ప్లానింగ్ అధికారులు ప్రేక్షకపాత్ర వహించడం పట్ల ఆంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు. చందానాయక్ నగర్ తండా, ఎస్ కన్వెన్షన్ రోడ్, సర్వే ఇండియా కాలనీ సిద్ధివినాయక నగర్, శ్రీ చైతన్య ఐఐటి అకాడమీ తదితర ప్రాంతాల్లో ఏకంగా స్టిల్ట్ ప్లస్ 6, 7 అంతస్తుల భారీ భవన నిర్మాణాలు కొనసాగుతున్నాయని, భవిష్యత్‌లో ఏదైనా ఫైర్ ఇన్సిడెంట్ జరిగితే ప్రజల ప్రాణాలకు దిక్కెవరని ప్రశ్నిస్తున్నారు. గత కొంతకాలంగా నగరంలో ఎక్కడో ఓ చోట అపార్ట్మెంట్లలో భారీ అగ్నిప్రమాదాలు సంభవిస్తున్న విషయం మనకు తెలిసిందే. ఇలాంటి ఘటనల్లో అగ్నిమాపక సిబ్బంది వారిని కాపాడే అవకాశం కూడా లేకుండా పోతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయ్యప్ప సొసైటీలో కూడా స్టిల్ట్ ప్లస్ 6, 7 అంతస్తుల భారీ భవనాలు నిర్మిస్తూ పోతుంటే భవిష్యత్ లో ఏదైనా ప్రమాదం సంభవిస్తే ప్రజల ప్రాణాలకు దిక్కెవరని పలువురు స్థానికులు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్పందించి నిర్లక్ష్యంగా




వ్యవహరిస్తున్న టౌన్‌ప్లానింగ్ అధికారులపై, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా అక్రమ భవన నిర్మాణాల అనుమతులపై నిఘా ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆదాయం పెంచేవిధంగా చూడాలని జోనల్ కమిషనర్‌ను స్థానికులు కోరుతున్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జులై 25** ఖమ్మం నగరం చెందిన సిపిఎం పార్టీ కార్యకర్త నాగులు మీరా కి సిపిఎం పార్టీ 52 డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం మాట్లాడుతూ నాగుల్ మీరా గతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే నా అనేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడు గత సంవత్సర కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఇంటికే పరమేతమైనాడు ఈ విషయాన్ని 52 వ డివిజన్ పార్టీ స్థానిక ప్రముఖుడైన సుభాష్ సహకారంతో రెండు నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులు ఇప్పించడం జరిగింది సిపిఎం పార్టీ ప్రజా పోరాటాలతో పాటు సేవా కార్యక్రమాల్లో కూడా ముందు ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ నవీన్ రెడ్డి సిపిఎం టూ టౌన్ కార్యదర్శి బోడ పట్ల సుదర్శన్ దాత సుభాష్ సిపిఎం నాయకులు ఎస్కే చిన్న హుస్సేన్ ఏఎం రెడ్డి సిహెచ్ భద్రం ఎస్ కే పెద్ద హుస్సేన్ ఎస్కే షఫీ ఎస్ కే బుడెన్ తదితరులు పాల్గొన్నారు

## వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జులై 24** ఖమ్మం జిల్లా వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని రాందాస్ నాయక్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు..పది కాలాల పాటు ప్రజా సేవలో కోనసాగుతూ.మరెన్నో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఎం ఎల్ హెచ్ పి ల సమస్యలు పరిష్కరించండి

ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి నర్సింహా




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జులై 25** ఖమ్మంనేషనల్ హెల్త్ మిషన్లో పని చేస్తున్న మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎలొచ్పి) ల -సమస్యలు పరిష్కరించాలని ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నర్సింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. -శుక్రవారం ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ అధ్యక్షతన ఎంఎలెచ్పి -సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నర్సింహా మాట్లాడుతూ 2019 సంవత్సరంలో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూహెచ్వో) నిబంధనల మేరకు రాష్ట్రంలో రెండు వేల మంది ఎంఎలెచ్పి వర్కర్లను నియమించారని వాస్తవానికి నర్సింగ్ పూర్తి చేసిన వారిని మాత్రమే నియమించాలని కానీ మన రాష్ట్రంలో ఎంబిబిఎస్ తో పాటు ఆయుర్వేదిక్, హెూమియో, యూనాని డిగ్రీ చేసిన వారిని కూడా నియమించారన్నారు. ఇందులో కొంత మందికి రూ. 40వేల నుండి రూ. 52వేల వరకు చెల్లిస్తున్నారని బియస్సి నర్సింగ్ చేసిన వారికి మాత్రమే కేవలం రూ. 29వేలు మాత్రమే చెల్లిస్తున్నారని నర్సింహా తెలిపారు. ప్రతిభను బట్టి ఇన్సెంటివ్ రూ.15వేలు చెల్లించాల్సి ఉన్న తెలంగాణలో చెల్లించడం లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఏఐటియుసి ఇన్సూరెన్స్ లైఫ్ ఇన్సూరెన్సో పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కూడా వీరికి వర్తింపజేయాలని ఈ సందర్బంగా డిమాండ్ చేశారు. సమస్యలపై త్వరలో వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ను కలిసి వినతి పత్రం సమర్పిస్తామని సమస్య పరిష్కారం కానీ పక్షంలో ఆందోళన చేపడతామన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఎన్నుకోగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కొత్తపల్లి అలైఖ్య, బండారు ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా బొజ్జా ప్రతిభా భారతి, ఆకారపు రాజేష్, కోశాధికారిగా అలకుంట దేవేందర్ లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు శింగు నర్సింహారావు, బిజి క్లెమెంట్, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, సిహెచ్ సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహపూరిత వాతావరణంలో టియుడబ్ల్యూజె జిల్లా మహాసభలు




-అధ్యక్ష, కార్యదర్శులుగా ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జులై 25** ఖమ్మం టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మం జిల్లా నాల్గవ మహాసభలు అత్యంత ఉత్సాహ పూరిత వాతావరణంలో జరిగాయి. వైరాలోని శబరి గార్డెన్స్లో జరిగిన మహాసభల్లో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఏనుగు వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా -మైసా పాపారావు, కోశాధికారిగా నాగండ్ల శివానంద లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు, పాపారావులు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ప్రధానంగా అక్రిడేషన్లు, హెల్త్ కార్డులతో పాటు ప్రధానంగా నివాస -స్థలాల సమస్య పరిష్కారం కోసం



కృషి చేస్తామని తెలిపారు. ఉపాధ్యక్షులుగా సామినేని కృష్ణమురారి, ఎస్ కె మోహినుద్దీన్, పోలంపల్లి -నాగేశ్వరరావు, తాతా శ్రీనివాసరావు, గోపాలరావు, సహాయ కార్యదర్శులుగా ఖాదర్, సత్యనారాయణ, బాలస్వామి, ఆలస్యం అప్పారావు, “ఆనం చిన్ని రామారావుతో పాటు జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. రాంనారాయణ, మురారిని సన్మానించిన యూనియన్ బాధ్యులు : -యూనియన్ మహాసభలకు సహకరించిన టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, సీనియర్ నాయకులు సామినేని కృష్ణమురారిని శుక్రవారం సన్మానించారు. స్థానిక జెడ్పి హాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సన్మానం జరిగింది. ఈ -సందర్భంగా రాంనారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత యూనియన్ పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు అమరవాది రవీంద్రశేషు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్వనేని వెంకట్రావు, జిల్లా కోశాధికారి నాగండ్ల శివానంద, జిల్లా మాజీ అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు మామిడాల భూపాల్, నగర -అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, చారి, యూనియన్ బాధ్యులు ఎస్ కె మోహినుద్దీన్, తాళ్లూరి మురళి, నామ పురుషోత్తం, ఏలూరి వేణుగోపాల్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో చదువు పై దృష్టి పెడితే ఏదైనా సాధించవచ్చు..

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
మన జీవితం ఎలా వుండాలనేది మనపైనే ఆధారపడి ఉంటుంది.
ఇంటర్ తో పాటు పోటీ పరీక్షలపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ద పెట్టాలి



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జులై 25** నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మన జీవితం ఎలా ఉండాలనేది మన పైనే ఆధారపడి ఉంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం తనిఖీ చేశారు. కళాశాల పరిసరాలను తిరిగి ప్రహరీగోడ నిర్మాణంతో పాటు విద్యార్థులకు కల్పించవలసిన సౌక్యరాలకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్, ఆధికారులను ఆదేశించారు. అనంతరం తరగతి గదిలో జరుగుతున్న విద్యా బోధనను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ తాను ప్రభుత్వ విద్యనే అభ్యసించి అనుకున్న లక్ష్యాన్ని సాధించానని కలెక్టర్ హితబోధ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇంటర్ బోర్డు పరీక్షలతో పాటు విద్యార్థులు జేఈఈ, నీట్ వంటి ప్రవేశ పోటీ పరీక్షలకు కూడా సమాంతరంగా సన్నద్ధం కావాలని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నాం, మనం పోటీ పరీక్షలో రాణిస్తామో లేదో అనే అనుమానాలను విద్యార్థులు పూర్తి స్థాయిలో మైండ్ నుంచి తీసివేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ చెప్పిన పాఠాలను శ్రద్ధగా వింటూ సిలబస్ రెగ్యులర్ గా చదువుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని, పోటీ పరీక్షల్లో రాణించడం వల్ల మంచి కళాశాలలో సీటు లభిస్తుందని, ఉజ్వల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. పోటీ పరీక్షలు రాయడం వల్ల తనకు బిట్స్ బిలానీ వంటి గొప్ప విద్యా సంస్థల్లో సీటు లభించిందని, అక్కడ చదివిన తర్వాత తన కెరీర్ చాలా అభివృద్ధి చెందిందని అన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను వారం రోజులలో అందుబాటులో పెడతామని తెలిపారు. విద్యార్థులు తమ సమయం రీల్స్ చూస్తూ వృథా చేయకుండా, కాన్సెప్ట్ లను నేర్చుకోవడంలో శ్రద్ద పెట్టాలని, ఇంటర్నెట్ నుండి కూడా మనం విద్య నేర్చుకోవచ్చని అన్నారు. పట్టుదలతో విద్యార్థులు సమయాన్ని సానుకూలంగా వినియోగిస్తే గొప్ప విజయాలు సాధించగలుగుతారని, విద్యార్థులకు అవసరమైన సంపూర్ణ సహాయ, సహకారాలు ప్రభుత్వం తరపు నుండి అందిస్తామని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నేలకొండపల్లి మండల తహసీల్దారు వెంకటేశ్వర్లు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి కుటుంబానికి అండగా గుంటి బ్రదర్స్ అండ్ ఫ్యామిలీ

ఔధార్యంతో 20,000 ఆర్థిక సాయం అందించిన గుంటి కుటుంబం

**తరిగోప్పుల(అక్షర రేఖ)జూలై: 25** తరిగోప్పుల మండల కేంద్రంలోని నర్సాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పల్లే మహాలక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు కనీస వైద్యమ్ చేసుకోలేని స్థితిలో గురువారం తుదిశ్వాస విడిచారు. గ్రామానికి చెందిన గుంటి బ్రదర్స్ అండ్ ఫ్యామిలీ మహాలక్ష్మీ మరణ వార్త విని కుటుంబ పరిస్థితిని తెలుసుకొని మహాలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి రూపాయలు 20,000 ( ఇరువై వేలు ) ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గుంటి సోదరులు మాట్లాడుతూ మా గుంటి ఫ్యామిలీ మహాలక్ష్మి కుటుంబానికి ఎల్లవేళలా అండగా



ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.సాయం అందించిన గుంటి బ్రదర్స్ అండ్ ఫ్యామిలీ కి మహాలక్ష్మి కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో పల్లె సంజయ్, యాదగిరి, అయోధ్య, భక్తిని జగన్, కమలాహసన్ తదితరులు పాల్గొన్నారు.

## కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్గా వైనాల రాజు

**పెద్దపల్లి/కమాన్ పూర్, జూలై 25:(అక్షర రేఖ జిల్లా ప్రతినిధి)** కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా వైనాల రాజును నియమిస్తూ ప్రభుత్వం నుండి ఉత్తర్వులు శుక్రవారం జారీ అయ్యాయి. కమాన్ పూర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షునిగా మంత్రి శ్రీధర్ బాబుకు నమ్మిన బంటుగా ఉంటూ గత ఎన్నికల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా ఉండి తన వంతుగా ఎన్నికల లో అందరితో కలిసి శ్రీధర్ బాబుకు మెజార్టీ రావడానికి కారణమయ్యాడు. అలాగే వైస్ చైర్మన్ గా మద్దెల రాజయ్య, సభ్యులుగా గుమ్మడి వెంకన్న అబ్దుల్ రఫీక్ ,గుగులోతు ప్రవీణ్ కుమార్ ,పుల్లెల సతీష్, ఆ రెల్లి శ్రీనివాస్ ,దాసరి గట్టయ్య, ముసుగుల నరేందర్ రెడ్డి, జాగిరి సమ్మయ్య ,సిద్ధం మురళి, బి బుచ్చారావు, గుండ భాస్కర్, సురభి జగన్ మోహన్ రావు, ఇనగంటి భాస్కరరావు తోపాట జిల్లా మార్కెటింగ్ అధికారి ,మంథని వ్యవసాయ ఏడి, కమాన్ పూర్ గ్రామ ప్రత్యేక అధికారి లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా వైనాల రాజు చైర్మన్ గా నియమితులు



కావడంతో కమాన్ పూర్ మండల కాంగ్రెస్లో సంబరాలు చేసుకుంటున్నారు.

## మంజీర డైమండ్ హైట్స్ లో మౌలిక వసతులు కల్పించండి

కార్పొరేటర్ గంగాధర్ రెడ్డికి కాలనీవాసుల వినతిపత్రం



**శేరిలింగంపల్లి, అక్షరరేఖ, జూలై25:** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లిలో గల మంజీర డైమండ్ హైట్స్ అపార్ట్మెంట్ వాసులు శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంజీర డైమండ్ హైట్స్ ప్రాంతంలో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులను పూర్తి చేయాలని, మంచి నీటి వసతిని మెరుగుపర్చాలని, విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడలని, పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని కోరారు. అనంతరం తమ కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రెన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ మేరకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి మంజీర డైమండ్ హైట్స్ అపార్ట్మెంట్ వాసులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్లు, ఓపెన్ జిమ్, చిల్డ్రెన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం వ్యవస్థ అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు వేగంగా చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ పనులను, రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తామని, మంజీర మంచీ నీటి వసతిని మెరుగుపరుస్తామని, దశల వారీగా అన్ని పనులు పూర్తి చేసి కాలనీలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని పేర్కొన్నారు. పెరుగుతున్న జనాభా దృష్ట్యా భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ దయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక కాలనీ నుండి మరొక కాలనీకి మధ్యన ఇబ్బందులు తలెత్తకుండ పనులు ప్రణాళికాబద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా వసతుల కల్పనకు కృషి చేస్తానని కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మంజీర డైమండ్ హైట్స్ కాలనీ వాసులు పిఆర్ రావు, అతుల్, సత్యనారాయణ, రెడ్డి, ఫణి, వెంకటేష్, అర్జుజ్, వరుణ్, సత్యనారాయణ, ప్రవీణ్, సుందర చారి, సీనియర్ నాయకులు శేఖర్ సుమన్, తిరుపతి స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హాఫ్ మారథాన్ నిర్వహించడం గొప్ప విషయం..

ఈ రన్ లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి..
హాఫ్ మారథాన్ టీ షర్ట్ ఆవిష్కరణ కార్యక్రమంలో..
ఏసీపీ రవీందర్ రెడ్డి







**అక్షర రేఖ న్యూస్, జూలై 25, సిద్దిపేట ప్రతినిధి.** ఈ నెల 27వ తేదీన సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే హాఫ్ మారథాన్ లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఆదివారం నిర్వహించనున్న హాఫ్ మారథాన్ టీ షర్ట్ లను సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు, జిల్లా జర్నలిస్ట్ సంఘం అధ్యక్షుడు రంగాచారితో కలిసి ఏసీపీ రవీందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో తాను కూడా రన్నింగ్, కబడ్డీ పోటీల్లో పాల్గొని ఛాంపియన్ గా నిలిచానన్నారు. సిద్దిపేటలో హాఫ్ మారథాన్ నిర్వహించడం గొప్ప విషయమని.. ప్రతిరోజు రన్నింగ్, వాకింగ్ చేయడం అనేది చాలా అవసరం అన్నారు. శారీరకంగా, మానసికంగా బలంగా లేకపోవడం వల్ల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని తెలిపారు. ఇలాంటి రన్నింగ్ రేసులు సమాజానికి ఎంత ఉపయోగపడతాయన్నారుశారీరక వ్యాయమం చేయకపోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తున్నాయని ఏసీపీ తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షుడు రంగాచారి మాట్లాడుతూ తమ సంపూర్ణ సహకారం ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఈ హాఫ్ మారథాన్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ.. ఆరోగ్య సిద్దిపేట గా మార్చాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం హాఫ్ మారథాన్ నిర్వహిస్తున్నామని, యువకులు డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా బెట్టింగ్ యాప్ లకు దూరంగా ఉండే విధంగా అనేక అవగాహన రన్నింగ్ కార్యక్రమాలు నిర్వహించమని అన్నారు మా పోరాటం డ్రగ్స్ బెట్టింగ్ యాప్స్ పైన నిరంతరం ఉంటుందని తెలిపారు యువకులు ఏదో ఒక వ్యాయామం వ్యాపకంగా గా అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈ రన్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ కౌన్సిలర్ బ్రహ్మం, సీనియర్ జర్నలిస్ట్ లు సంజీవరెడ్డి, పాండు, బబ్బూరి రాజు, రంగధాంపల్లి శ్రీను, రమణారావు, ఎన్.రాజు, రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు నిమ్మ కృష్ణారెడ్డి,రమేష్, అశోక్, రాజిరెడ్డి హరికృష్ణ, గోపాల్ శ్రావణ్ లింగారెడ్డి వీరన్న పాల్గొన్నారు.

# విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం



**అక్షర రేఖ న్యూస్, జూలై 25, సిద్దిపేట ప్రతినిధి.** సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే అంత మంచిది అవసరం మేరకు మాత్రమే సెల్ ఫోన్ ఉపయోగించాలి అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు జీవితంపై ఒక లక్ష్యం ఏర్పరచుకొని ముందుకు సాగాలి ““మగ్దుంపూర్” జిల్లా పరిషత్ హై స్కూల్””” విద్యార్థినీ, విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందిమహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించిన రాజగోపాలపేట ఎస్ఐ వివేక్, సిద్దిపేట షీటీమ్ బృందం కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, ప్రవీణ్ ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ సుధాకర్, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జీళ్ళచెరువులో ముమ్మరంగా డ్రైనేజీలు పూడిక తీత పనులు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జులై 25** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని ఎస్సీ కాలనీలో పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల పర్యవేక్షణలో ఏళ్ళ తరబడి పూడిపోయి ఉన్న కచ్చ డ్రైనేజీలను శుభ్రం చేశారు. ఎస్సీ కాలనీలో డ్రైనేజీలు, కచ్చ డ్రైనేజీలు గత పదేళ్ళుగా పూడిక తీయకపోవడంతో అవి పూడిపోయి వరద నీరు ఇండ్లలోకి వచ్చి, చిన్న పాటి వర్షానికి జలమయమవుతున్నాయి. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు భారీగా వరద నీరు రావడం కాలనీ ఇండ్లలోకి వెళ్ళడంతో ఇళ్ళు జలమయమైయ్యాయి. దీంతో స్పందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో డ్రైనేజీలను పూడిక తీయించారు. దీంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మాణం చేసి శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు. కాగా నాయకులు స్పందించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి ఈ విషయాన్ని, కాలనీ పరిస్థితిని వివరించి సీసీ, డ్రైనేజీలు నిర్మాణం చేయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, గోపి లక్ష్మయ్య, బెజవాడ శ్రీకాంత్, సిబ్బంది

## భూ భారతి దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయాలి..

అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జూలై 25** భూ భారతి క్రింద భూ సమస్యల పరిష్కారానికి స్వీకరించిన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్ కామేపల్లి, సింగరేణి మండలాల తహసీల్దార్ కార్యాలయాలను శుక్రవారం తనిఖీ చేసి, రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. దరఖాస్తులకు సంబంధించి భూ భారతి ఆన్లైన్ పోర్టల్ లో నోటీసుల జారీ చేయాలన్నారు. భూ భారతి పోర్టల్ నియమ నిబంధనల మేరకు దరఖాస్తులపై పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. దరఖాస్తులకు నోటీసులు జారీ, ఆన్లైన్ నమోదు ప్రక్రియ పై అదనపు కలెక్టర్, అధికారులకు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా కామేపల్లి, సింగరేణి మండల తహసీల్దార్లు సిహెచ్. సుధాకర్, ఏ. రమేష్, అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు

# సిద్దిపేట అభివృద్ధి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పరిశీలించిన వెంకటేశ్వర్లు



**అక్షర రేఖ న్యూస్, జూలై 25, సిద్దిపేట ప్రతినిధి.** ఆరోగ్య సిద్దిపేట కొరకై వందేళ్ళ పునాదిగా సిద్దిపేట పట్టణంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించిన వెంకటేశ్వర్లు హైదరాబాద్) గారు, నిజామాబాద్ నగరపాలక సంస్థ,కొడంగల్ అధికారులు. నిజామాబాద్ నగరపాలక సంస్థలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థలో భాగంగా పైప్ లైన్లు వేసినప్పటికీ ప్రతి ఇంటి నుండి వెలుబడేటువంటి మల వ్యర్థాల మురుగునీరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి కలుపు పైప్ లైన్ పనులు కాకపోవడం సిద్దిపేట పట్టణంలో అట్టి వ్యవస్థను పరిశీలించడం జరిగింది. కమిషనర్ అశ్రిత్ కుమార్ గారు వారికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ విధానాన్ని వివరించడం జరిగింది. ముందుగా సిద్దిపేట పట్టణానికి తల మాణికమైన కోమటి చెరువు సందర్శించడం జరిగింది. రూబీ నెక్లెస్ రోడ్, నైట్ గార్డెన్, సస్పెన్షన్ బ్రిడ్జి, చిల్డ్రన్స్ ప్లే ఎక్యూప్మెంట్, యోగ కేంద్రాన్ని విద్యుత్ వాహనంలో కోమటి చెరువు కట్టపై తిరిగి సందర్శించడం జరిగింది. నెక్లెస్ రోడ్ వెనుక భాగాన మార్గంలో ఉన్నటువంటి కొబ్బరి చెట్ల మధ్య రహదారిని చూస్తుంటే కోనసీమను తలపిస్తుందన్నారు. అనంతరం పట్టణంలోని 27వ వార్డులోని సాయిబాబా దేవాలయం వీధిలో మరియు ధోబి గల్లి లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించడం జరిగింది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఎలా ఉందని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇదివరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేకముందు మురుగు నీటి వలన దోమలు, ఈగలు ఏర్పడి పలు వ్యాధులు వ్యాపించేవని కానీ ఈ వ్యవస్థ వచ్చినప్పటి నుండి పట్టణమంతా కూడా మురికి నీరు లేకుండా శుభ్రంగా ఉందని ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలిపారు. పట్టణమంతా వెలువడినటువంటి మురికి నీటిని శుద్ధి చేయుటకు నిర్మించిన లను సందర్శించి వాటి నిర్వహణను పరిశీలించారు. పట్టణంలోని మురుగునీరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా నర్సాపురం మరియు చింతలచెరువు వద్ద ఉన్నటువంటి లలో శుద్ధి చేయబడతాయని ఇట్టి శుద్ధి చేసినటువంటి నీరు త్రాగునీటి యేతర అవసరాలకు వినియోగిస్తున్నామన్నారు. మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు గారు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు గారు, వెంకటేశ్వర్లు, , ప్రేరణ పృథ్వీ,శ్రీనాథ్ గార్లు, నిజామాబాద్ నగరపాలక సంస్థ లు,కొడంగల్, కోస్గి అధికారులు తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛతలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం

మున్సిపల్ కమిషనర్ హన్మంలతరెడ్డి



**అక్షర రేఖ సూర్యాపేట ప్రతినిది** మాజీ మంత్రివర్యులు జగదీశ్ రెడ్డి గండూరి కృపాకర్ పావని ఆధ్వర్యంలో 45వ వార్డులో 100 రోజుల ప్రణాళికతో పాటు వనమహోత్సవం లో భాగంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు పట్టణాలను శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచడంలో ప్రభుత్వం పటిష్ఠ నిర్ణయాలు తీసుకుంటోందని, వాటిని ప్రజల భాగస్వామ్యంతో అమలు చేయాల్సిన అవసరం ఉందని మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 45వ వార్డులో 100 రోజుల ప్రణాళికతో పాటు వనమహోత్సవం లో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. చెత్త వేరు వేరు చేయడం, డ్రైనేజీ నిర్వహణ, సౌకర్యాల మెరుగుదల వంటి విషయాలపై ప్రజలకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, ఆరోగ్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, కాలనీల ప్రముఖులు పాల్గొన్నారు. వార్డు స్థాయిలో ఉండే సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రతి నివాసదారుడి సహకారంతోనే పట్టణాన్ని శుభ్రంగా, పర్యావరణ హితంగా ఉంచడం సాధ్యమవుతుందని, అందరూ భాగస్వాములై పని చేయాలన్నారు. ఇదిగాక పట్టణాన్ని పచ్చదనం గా ఉంచడానికి గాను మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించనున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటికి ఆరు మొక్కలు ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. ఇందుకు గాను ప్రజలు పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలని కోరారు. పట్టణాభివృద్ధి లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మున్సిపల్ డీ.ఇ సత్యారావు,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,ఏ.ఇ తిరుమలయ్య,ఆర్.ఐ గౌసుద్దీన్ ,మనోజ్ ,వార్డు అధికారి బాలగాని శ్రీనాథ్ ,టీఎంసీ శ్వేత,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్,సయ్యద్ సమ్మి మహిళా సంఘముల సభ్యురాళ్ళు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురేద్దాం

గ్రామ స్థాయి సన్నాహక సమావేశం



**చేర్యాల(అక్షర రేఖ) జులై:25** జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు చేర్యాల మండల పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించదం జరిగింది. ఈ సంధర్భంగా మండల అధ్యక్షులు కొమ్మురవి, బ్లాక్ అధ్యక్షులు మంజ మల్లేశం మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, గౌరవ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధ్వర్యంలో వచ్చాయన్నారు. వచ్చే ఎన్నికల్లో అర్జున్ పట్లలో ఎంపిటిసి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సింగపాక కుమార్, బైతి శ్రీను, ముస్త్యాల యాదగిరి, భీమ్ రెడ్డి నర్సింహ రెడ్డి, ఖలీల్, తాళ్లపల్లి నర్సింహులు, రామచంధర్, శ్రీశైలం, బాబు తధితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 04 గురిగి 02 రోజుల జైలు శిక్ష, 5,000/- జరిమానా



**అక్షర రేఖ న్యూస్, జూలై 25, సిద్దిపేట ప్రతినిధి.** సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 09 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు సిద్దిపేట సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 09 మందికి కలసి ? 14,500/-వేల రూపాయల జరిమాన విధించారు, నలుగురికి 02 రోజుల జైలు శిక్ష, విధించారు 02 రోజుల జైలు శిక్ష పడిన వారి వివరాలు1 సుద్దాల రాజకుమార్ గౌడ్, కెసిఆర్ నగర్ సిద్దిపేట పట్టణం. 2 నాయిని చందు, నాసర్ పుర సిద్దిపేట పట్టణం. 3 గొట్టం యాదగిరి, గ్రామం అల్వాల్. 4 మస్తీ కనకయ్య, గ్రామం పెద్ద మాసాన్ పల్లి ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## వైరా నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్నా అని పిలిస్తే పలికే నాయకుడు మన వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జులై 25** జన్మదిన వేడుకలు కొనిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరి రంజిత్ ఆధ్వర్యంలో పెద్దగోపతి గ్రామపంచాయతీ లో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్ణయించారు పెద్దగోపతి గ్రామపంచాయతీలో అంగన్వాడి కేంద్రాలలో జన్మదిన వేడుకలు నిర్ణయించి అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకి సుమారు 100 పలకలను పంపిణీ చేసినారు ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రానికి హాజరైన పెద్దగోపతి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొడ్డ బాబు మరియు పెద్దగోపతి గ్రామ సెక్రెటరీ రవీందర్ మరియు ఊటుకూరి రంజిత్ చిన్నపిల్లలకు 100 పలకలు అందజేసినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అంగనవాడి కేంద్ర లో ఉన్న టీచర్స్ పార్వతి మరియు గిరిజమ్మ మరియు మంగమ్మ మిధును కుమార్ నరిసి శ్యామ్ జీవన్ గోపి సైదారావు శివకృష్ణ కుమార్ చింటూ పెద్దగోపతి గ్రామపంచాయతీ మల్టీ వర్కర్స్ బాలు రవి సర్వయ్య నరేష్ రాధాకృష్ణ ఇతరులు పాల్గొని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్ణయించారు

## ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోసి శంకుస్థాపన చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ జులై 25** వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు మాటూరుపేట నందు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుల కోరిక మేరకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు ముగ్గులు పోసి శంకుస్థాపన చేసి ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా కేవలం ఒక కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు మాత్రమే ప్రజల బాగోగులు సంక్షేమాలపై దృష్టి సాధిస్తాయని గతంలో రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని ఆ తర్వాత పరిపాలించిన ప్రభుత్వం టిఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయకుండా డబల్ బెడ్ రూమ్ వంకతో ప్రజలను మభ్యపెట్టిందని మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి నాయకత్వంలో, వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రామదాస్ నాయక్ నిరంతరం పేద ప్రజల కోసం తపిస్తూ వైరా మున్సిపాలిటీ పరిధిలో సుమారు 400 ఇల్లందు మంజూరు చేశారని, ఇందిరమ్మ ఇల్లు అనే కార్యక్రమం నిరంతర ప్రక్రియను అని రానున్న మూడున్నర సంవత్సరాలలో కూడా వైరా నియోజకవర్గానికి పెద్ద ఎత్తున ఇల్లు వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ తీసుకొస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పానం భాస్కర్, గుత్తికొండ వీరబాబు, యామాల భాస్కర్, పాగోలు హరీష్, గుడిమల్ల సతీష్, యామాల కిరణ్, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసు ఆకస్మిక తనిఖీ







ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ స్కానర్ తో అనుమానితుల వేలిముద్రలు సేకరణ.

జిల్లా కేంద్రంలో తనిఖీలు పరిశీలించిన ఎస్పి నరసింహ ఐపీఎస్

- పాత నేరస్తులు, సస్పెక్ట్, అనమానితుల కదలికలపై నిఘా.
- వేలిముద్రలు సేకరించి గత నేరచరిత్ర తనిఖీ.
- వ్యక్తిగత నిర్ధారణ లేకుండా ఎవరికి నివాసాలు అద్దెకు ఇవ్వకూడదు, గుర్తింపు కార్డులు తీసుకోవాలి.
- జిల్లాల్లో ప్రతిరోజూ తనిఖీలు నిర్వహిస్తాం, బ్లూ కోట్స్, పెట్రో కార్, నైట్ అలర్టింగ్ అధికారులకు అందరికీ పరికరాలు సమకూరుస్తాం.
- కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి.
- అనుమానితుల, స్థానిక సమస్యలపై సమాచారం డయల్ 100 కు ఇవ్వాలి.

.- కె. నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.

**అక్షర రేఖ సూర్యాపేట ప్రతినిధి** జిల్లాలో ప్రజలకు, ప్రజల ఆస్తులకు మెరుగైన రక్షణ, భద్రత కల్పించడం లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ జిల్లా వ్యాప్తంగా 26 పోలీస్ స్టేషన్ల ఈరోజు ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్వర్కింగ్ సిస్టం స్కానర్ తో అనుమానితుల వేలిముద్రల సేకరించి తనిఖీలు చేయడం జరిగినది ఎస్పి నరసింహ ఐపిఎస్ తెలిపినారు. జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్, ఖమ్మం అండర్ పాస్, పిఎస్ఆర్ సెంటర్ చౌరస్తా, శంకర్ విలాస్ సెంటర్ చౌరస్తా, వాణిజ్య భవన్ సెంటర్, ఎస్ వి డిగ్రీ కాలేజ్ చౌరస్తా, అలాగే కోదాడ పట్టణంలో ముఖ్యమైన కూడల్లో అనేక ప్రదేశాలలో స్కానర్ తో అనుమానితులను తనిఖీలు చేయడం జరిగినది. కొత్త బస్టాండ్ వద్ద జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గ ఈ తనిఖీలను పరిశీలించి సిబ్బందికి సూచనలు ఆదేశాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మెరుగైన భద్రత కల్పించడం లక్ష్యంగా జిల్లా కేంద్రంలో ఎవరైనా పాత నేరస్తులు, అనుమానితులు, ఇతర రాష్ట్రాల్లో నేరాల్లో ఉన్నవారు ఇలా ఎవరైనా సంచరిస్తున్నారా అనే కోణంలో తనిఖీలు చేశామని తెలిపారు. ఈ స్కానర్ నందు పాత నేరస్తుల వివరాలు వారి కేసుల వివరాలు నిక్షిప్తమై ఉంటాయి, డాటా బేస్ లో ఉన్న వేలిముద్రలతో ఎవరైనా అనుమానితుల వేలు ముద్రలు పోలితే వారి వివరాలు స్కానర్ నందు నమోదు అవుతాయి అని తెలిపారు. ఈ తనిఖీల ద్వారా ఎవరైనా అనుమానితులు, నేరస్తులు, దొంగలు సంచరిస్తే అలాంటి వారిని గుర్తించి వారు ఎక్కడెక్కడ నేరాలు పాల్పడ్డారు అనే వివరాలను తలఖీ చేయడం జరుగుతుందని, ప్రస్తుతం ఇక్కడ ఎందుకు ఉన్నారు అని తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు వ్యాపారస్తులు భద్రతాపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచనలు పాటించాలని కోరారు. వ్యాపార సముదాయాలు దుకాణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని భారీ మొత్తంలో నగదు ఆభరణాలు ఉంటే అలారం సిస్టం ఏర్పాటు శ్రేయస్కరమని అన్నారు. ఏటీఎం సెంటర్స్, బ్యాంక్ సెక్టార్స్ వద్ద పటిష్ఠమైన రక్షణ చర్యలు తీసుకోవాలి, అత్యాధునిక సాంకేతికతతో కూడిన చాలా రక్షణ పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పెట్రోల్ బంక్ లు, వైన్ షాప్స్, జ్యువలరీ షాప్స్, సూపర్ మార్కెట్స్, రెసిడెన్షియల్ జోన్స్, అపార్ట్మెంట్స్, హోటల్స్, లాడ్జ్, డాబాలు, హాస్పటల్, ఏజెన్సీల వద్ద వారి వ్యాపారాలు కవర్ అయ్యేలా, రోడ్లు కనిపించేలా అత్యాధునిక కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. దీని కోసం స్థానిక పోలీసుల సహకారం తీసుకోవచ్చని అన్నారు. గుర్తింపు లేనటువంటి వ్యక్తులకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వ్యక్తులకు గుర్తింపు కార్డు నిర్ధారణ లేకుండా ఆశ్రయం కల్పించవద్దని నివాసాలు అద్దెకు ఇవ్వకూడదని ఎస్పీ %ి% అన్నారు. ఆశ్రయం కల్పించే వ్యక్తుల యొక్క ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ ఇతర గుర్తింపు కార్డులను తీసుకోవాలని సూచించారు. ఇతర రాష్ట్రాల వాళ్ళు అపరిచితులు అనుమానితులు ఎవరన్నా వచ్చినట్లయితే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. లాడ్జిలో, హోటల్స్ నందు వచ్చే వ్యక్తుల యొక్క వివరాలు తప్పనిసరిగా రికార్డులో నమోదు చేయాలని గుర్తింపు కార్డులను తీసుకోవాలని ఆదేశించారు. అనుమానితులు కొత్త వ్యక్తుల సమాచారాన్ని మరియు స్థానికంగా ఏవైనా గొడవలు కొట్లాటలు లాంటి సమాచారాన్ని డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలి అని, ప్రతి పౌరుడు సమాజ రక్షణలో, నేరాల నివారణలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు ఎస్పి వెంట సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, స్థానిక సీఐ వెంకటయ్య, ఎస్సై లు, కానిస్టేబుల్ శివరామ్ సిబ్బంది ఉన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లనిస్తాం

**ఇండ్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందొద్దు..**

**అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు.**

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే**

**ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం..**

**జయశంకర్ భూపాలపల్లి :** ఇందిరమ్మ ఇండ్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందవద్దని అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే భాధ్యత నాది అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని కొత్తపల్లిగోరి మండలం చిన్నకోడెపాక గ్రామ రైతు వేదికలో జిల్లా హౌసింగ్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా చిన్నకోడెపాక, బాలయ్యపల్లి, విజ్జయ్యపల్లి, రాజక్కపల్లి, గాంధీనగర్, కొత్తపల్లి(కే), వెంకటేశ్వర్లపల్లి, చెంచుపల్లి గ్రామాల్లోని మొత్తం 79 మంది లబ్దిదారులకు మంజూరీ పత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత ప్రభుత్వ పదేళ్ళ పాలనలో స్మశాన వాటికలు, వైకుంఠదామాలు కడితే ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామన్నారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం మూడేళ్ళలోనే కూలిపోయిందని ఎమ్మెల్యే విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన కొనసాగుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పుడు అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, ఎవరూ ఆందోళన చెందొద్దని ఎమ్మెల్యే చెప్పారు. అదేవిధంగా, రాష్ట్రాన్ని గత పదేళ్లు పాలించినోళ్లు ఒక్క రేషన్ కార్డూ ఇవ్వకపోగా, పేదలను నిరుపేదలుగా మార్చిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వంకే దక్కుతుందని ఎమ్మెల్యే ఆరోపించారు. పేదలకు కూడా సన్నబియ్యం అందించాలన్న ఉద్దేశంతో దేశంలో ఎక్కడాలేని విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కాని, ఒక్క కిలో సన్న బియ్యం కాని ఇవ్వలేదన్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయి.. శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయని, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. ఈరోజు బాలయ్యపల్లి గ్రామంలో పోలీసు శాఖ వారి ప్రోత్సాహంతో గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు తొట్ల తిరుపతి యాదవ్ సహకారంతో గ్రామంలో రూ.1 లక్షా 20 వేల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. అంతేకాకుండా, గ్రామాల్లో ఎటువంటి నేరాలు, దొంగతనాలు జరగకుండా, ఏదైనా నేరం జరిగితే దోషులను, నిందితులను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయన్నారు. నేర పరిశోదనలో పోలీసులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో, దుకాణాల్లో, కాలనీల్లో ఇండ్ల వద్ద ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు , 420 హామీలతో ప్రజలను మోసం చేసింది



**కరీంనగర్ :** కాంగ్రెస్ పార్టీ లోగడ ఎన్నికల సందర్భంగా అధికారంలోకి రావడం కోసం 6 గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిందని, ఆహామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని , నేడు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పడరాని పాట్లు పడుతుందని, ప్రజలను మళ్లీ మోసం చేయడానికి కొత్త రాజకీయ డ్రామాలుమొదలు పెట్టిందని ,బిజెపి జిల్లా కార్యదర్శి ఉప్పు రామకృష్ణ అన్నారు బిజెపి కొత్తపల్లి రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యాశాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆరు గ్యారంటీలతో, 420 హామీలతో ప్రజలను ఆదుకుంటామని కాంగ్రెస్ మాయమాటలు, అబద్ధాలు చెప్పి ప్రజానీకాన్ని మోసం చేసిందన్నారు. పథకాల అమలు కోసం దాదాపు రెండేళ్ల కాలంగా కాంగ్రెస్ సర్కార్ ప్రజా పాలన పేరిట ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి చేతులు దులుపుకోవడం తప్ప ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదన్నారు. అరకోర పథకాలను అమలు చేస్తూ , ఇష్యూ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఒక్కటి సక్రమంగా అమలైంది తప్ప, మిగతా ఏ ఒక్కటీ అమలు కాలేదని ఆయన ఆరోపించారు. రైతు రుణమాఫీ అరకోర చేసిందని, పింఛన్లు అందించడం లేదని, నిరుద్యోగ భృతిని అటకెక్కించిందని , ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ చెప్పిన లెక్కలేనన్ని హామీలు ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీవన్నీ ఉద్దెర ముచ్చట్లనే విషయం ప్రజలందరికీ అర్థమైందని , మాటల గారడితో ప్రజలను మోసగించడం కాంగ్రెస్కే చెల్లిందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న మోసానికి ప్రతిఫలం లభించిందని , అందుకే లోగోడ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ ప్రభుత్వానికి ఉద్యోగులు, పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. ప్రస్తుతం త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం మళ్లీ కాంగ్రెస్ సర్కార్ లబ్ధి పొందడానికి కుటిలప్రయత్నాలు, రాజకీయాలు మొదలు పెట్టిందన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంతో రాజకీయ నాటకాలు మొదలుపెట్టిందని ఆయన విమర్శించారు. 10% రిజర్వేషన్లు ముస్లింలకు వర్తించే విధంగా బీసీ రిజర్వేషన్ ను చేపట్టిందన్నారు. దీనివల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. జరగబోయే జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు దిమ్మదిరిగే ఫలితాలు అందిస్తారని ఆయన జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన , ప్రజలను మభ్య పెట్టాలని ప్రయత్నించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి జరగబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం లభిస్తుందన్నారు. ప్రజలంతా బిజెపి మోదీ కేంద్ర ప్రభుత్వ పనితీరుపై విశ్వాసంతో ఉన్నారన్నారు. గ్రామాల్లో మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతుందనే విషయం ప్రజలకు అర్థమైందన్నారు. అందుకే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటేలా తగిన కార్యాచరణలతో ముందుకు కొనసాగడం జరుగుతుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కుంట తిరుపతి నాయకులు జవ్వాజీ రమేష్ కడార్ల రతన్ కుమార్ వేముల అనిల్ కుమార్ కోమటిరెడ్డి అంజన్ కుమార్ సోమినేని కరుణాకర్ గుడిసెల రంజిత్ పోర్తి అనిల్ వివిధ మోర్చాలఅధ్యక్షులు,నాయకులు,శక్తి కేంద్రం ఇంఛార్జిలు, బూత్ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## దివంగత నేత డిసిసిబి చైర్మన్ జయంతి వేడుకలు



**అక్షర రేఖ న్యూస్ జూన్ 26 ఆత్మకూరు** మాజీ ఎమ్మెల్యే డిసిసిబి చైర్మన్ దివంగత నేత వీర రెడ్డి జయంతి వేడుకలు ఆయన తనయుడు నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు పట్టణంలోని స్థానిక ప్రభుత్వ సివిల్ ఆస్పత్రి నందు రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా డిసిసిబి చైర్మన్ గా రైతులకు ప్రజలకు మంచి కార్యక్రమాలు చేపట్టారని ఆయన సేవలు మరువలేవని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## మైలారం గ్రామంలో అనుమానాస్పద మృత దేహం లభ్యం



**అక్షర రేఖ న్యూస్ ( జూలై 25 నిజామాబాద్ ప్రతినిధి)** నిజామాబాద్ జిల్లా రూరల్ నియోజకవర్గం సిరికొండ మండలంలోని మైలారం గ్రామంలో శుక్రవారం రోజున ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో మైలారం గ్రామ శివారులోని ఆయిల కుంట ఒడ్డు పక్కన చెట్ల పొదలలో గ్రామంలో ని పశువుల కాపరులకు మృతదేహం కనిపించడంతో గ్రామ ప్రజలకు సమాచారం ఇవ్వడంతో మైలారం గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి నాయక్ సిరికొండ ఎస్ఐ రామకృష్ణ కు ఇచ్చిన వెంటనే ధర్పల్లి సిఐ బిక్షపతి, సిరికొండ ఎస్ఐ రామకృష్ణ ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.ఘటన స్థలంలో అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని మగ వ్యక్తి శవం కనిపించినది. మృతదేహాన్ని పరిశీలించగా, వయస్సు సుమారుగా 35-40 సంవత్సరాలు ఉండి, ఎత్తు సుమారు 5.5 అడుగులు, ఒంటిపై బూడిద రంగు జీన్స్ ప్యాంట్ మరియు కాఫీ పొడి రంగులో డబ్బాలు గల గీతల షర్ట్ ధరించినట్లు గుర్తించినారు. ఈ విషయమై మైలారం గ్రామ పంచాయతీ సెక్రటరీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్ సిరికొండలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

## పంటల వివరాల నమోదులో 'సర్ డాటా' వినియోగానికి యూనివర్సిటీ ప్రతిపాదన

**ప్రతిపాదించిన ప్రాజెక్టుపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల సమీక్ష సమావేశం**

**హైదరాబాద్ :** రాష్ట్రంలో సాగవుతున్న పంటల వివరాలు అంచనా వేసేందుకు ప్రొ. జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ప్రతిపాదించిన ప్రాజెక్టుపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారు సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సాగవుతున్న పంటల విస్తీర్ణం అంచనా వేయటం ద్వారా రానున్న కాలంలో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి వీలుంటుందని, కావున వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు బృందం ముందస్తు అంచనా వేయటానికి అవసరమైన సాంకేతిక పరిజా&జనం మరియు ఇతర వసతులను ఉపయోగించి ఆగస్టు, సెప్టెంబర్ మాసాల వరకు రాష్ట్రంలో పంటల వారిగా సాగవుతున్న విస్తీర్ణాన్ని అంచనా వేయడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని, వాటి అమలుకు అవసరమైన నిధులు ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. అదేవిధంగా రానున్న కాలంలో ప్రభుత్వం అమలు చేయనున్న పంటల భీమా పథకానికి సమగ్ర సాంకేతిక పరిజా&జనాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయం అందించాలని విశ్వవిద్యాలయ అధికారులను ఆదేశించారు.ఇంతకుముందు వివిధ సాంకేతిక సంస్థలతో జరిపిన సంప్రదింపులకు కొనసాగింపుగా జరిగిన ఈ సమావేశంలో యూనివర్సిటీ శాస్త్రవేత్తలు తాము ఇంతకుముందు బఎనిబిష్ట్రవబితిఇ జీజూవతీబిబీతీవ టజీబిజీ ఆధారంగా స్విట్జర్లాండ్ సంస్థ భాగస్వామ్యంతో కలిసి చేసిన ప్రయోగాలను మరియు ఆ సాంకేతికత ఆధారంగా వానాకాలంలో పంటల నమోదులో వివిధ రాష్ట్రాలలో సాధించిన ఖచ్చితత్వాన్ని మంత్రివర్యులకు తెలియజేశారు. అంతేకాకుండా వివిధ పంటలను ఆశించు చీడపీడల వివరాలను కూడా సెన్సార్ అమర్చడం ద్వారా ముందుగానే తెలుసుకునే వీలుందని, ఈ దిశగా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు వివిధ పంటలలో ఈ పంటకాలం నుంచే ప్రయోగాలు చేపట్టాలని ఉపకులపతికి మంత్రిగారు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా మనకు అందుతున్న వివరాలను బట్టి శాటిలైట్ టెక్నాలజీ ద్వారా లభించే సమాచారం కంటే కూడా సెన్సార్ల ద్వారా అందే సమాచారం ద్వారా చీడపీడల నివారణ సమర్థవంతంగా నిర్వహించవచ్చని యూనివర్సిటీ శాస్త్రవేత్తలు గౌరవ మంత్రివర్యులకు తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ డా. సమీరేందు మోహంతి మరియు శాస్త్రవేత్త డా. టి.ఎల్ నీలిమ, పరిశోధన సంచాలకులు డా. యం బలరాం, డిజిటల్ అగ్రికల్చర్ సెంటర్ డైరెక్టర్ డా. బి. బాలాజీ నాయక్ గారు పాల్గొన్నారు.

## పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**వనపర్తి :** వనపర్తి జిల్లాలో జులై 27న జరిగే గ్రామ పరిపాలన అధికారులు, సర్వేయర్ల పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు ఆదేశించారు. పరీక్షల నిర్వహణ పై సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.వనపర్తి జిల్లా నుండి 49 మంది వి.ఆర్. ఒ లు, వి.ఆర్. ఎ లు, 112 మంది సర్వేయర్ లు జులై 27న జరిగే పరీక్షలకు హాజరు కానున్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు వనపర్తి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను పరీక్ష కేంద్రంగా ఎంపిక చేశారు. వి.ఆర్. ఒ లు ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 1.00 వరకు నిర్వహిస్తారు. అదే సర్వేయర్లకు ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 1.00 వరకు తిరిగి 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహిస్తారు.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: aksharарekhadaily@gmail.com